అనుదినం... జనస్వరం
ఉమ్మడి ఆదిలాబాద్
# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వ్యవసాయ అనుబంధ ప్రత్యేక సంచిక
12 పేజీలు | సోమవారం 17 జులై 2023 | www.navatelangana.com

# కర్షకుల కష్టం..తీరాలి నష్టం..!

- గతేడాదికి..ఇప్పటికి భిన్నమైన పరిస్థితులు
- ఇప్పటికీ లోటు వర్షపాతమే నమోదు
- సాగునీటి ప్రాజెక్టుల్లో కనిపించని జలకళ
- అన్నదాతల ఇంట..కురవాలి సిరుల పంట

కొంగొత్త ఆశలతో ఖరీఫ్ సాగు ప్రారంభించిన కర్షకులు భిన్నమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. గతేడాదికి..ఇప్పటికి భిన్నమైన పరిస్థితులు ఉండటం అన్నదాతలను కలవరపాటుకు గురిచేస్తోంది. కిందటేడాది ఈ సమయానికి భారీ వర్షాలు కురవగా.. ఈ ఏడాది మాత్రం వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నా..ప్రాజెక్టులకు మాత్రం నిరాశజనకంగానే కనిపిస్తున్నాయి. మొదట్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది సాగు నెల రోజుల పాటు ఆలస్యం కావడం.. తాజాగా అడపాదడప కురుస్తున్న వర్షాలకు సాగు ప్రారంభించిన కర్షకులకు కంటిమీద కునుకు లేదు. భారీ వర్షాలతో ఉత్తర భారతం వణికిపోతుండగా.. దక్షిణ ప్రాంతంలో వాటి ప్రభావం అంతగా కనిపించడం లేదు. తాజాగా రోజుల వ్యవధిలో కురుస్తున్న వర్షాలకు సాగు ఆశాజనకంగా ఉన్నప్పటికీ రానున్న రోజులు ఎలా ఉంటాయనేది అన్నదాతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కిందటేడాది మిగిల్చిన నష్టాల ఊబి నుంచి తేరుకోవాలంటే ఈ ఏడాది పంట సిరులపైనే ఆధారపడుతున్నారు.

**నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి**

వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న అన్నదాతలు కాలం మీదనే ఆధారపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 80శాతం మంది రైతులు వర్షాధారం ఆధారంగానే సాగు చేస్తున్నారు. కాలం కలిసి వస్తే పండగ.. లేదంటే అప్పులే గతి అనే పరిస్థితి ఉంటుంది. కిందటేడాది అధిక వర్షాల కారణంగా పంటలు నీట మునిగి ఆశించిన దిగుబడి రాలేదు. సాధారణంగా ఎకరానికి 10క్వింటాళ్ల వరకు దిగుబడి రావాల్సిన పత్తి పంట తీవ్ర నష్టానికి గురిచేసింది. కేవలం ఎకరానికి 4 నుంచి 5 ఎకరాలకే పరిమితమైంది. ఆశించిన దిగుబడి రాకపోవడం..మార్కెట్‌లోనూ పత్తికి గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు నష్టాలు మూటగట్టుకోవాల్సి వచ్చింది. మరోపక్క రబీ సీజన్‌లో వేసిన పంటలైనా గట్టెక్కిస్తాయని భావించిన అన్నదాతలకు వడగండ్ల వర్షం రూపంలో పంటలన్ని నేలపాలై కన్నీళ్లే మిగిల్చాయి. ఈ ఏడాది ప్రారంభంలో విత్తనాల కొరత కొంత ఇబ్బందులకు గురిచేసినా ఈ సమస్య నుంచి త్వరగానే గట్టెక్కడం ఉపశమనం కలిగించింది. కొత్త ఆశలతో సాగు ప్రారంభించిన అన్నదాతలు పంట ఎదుగుదల, మార్కెట్‌లో గిట్టుబాటు ధరపై గంపెడాశలు పెట్టుకున్నారు.

**ఈ ఏడాది 16.80లక్షల ఎకరాల్లో సాగు**

ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది 16.80లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు



చేస్తున్నారు. వీటిలో అధిక శాతం 11లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు చేస్తున్నారు. మిగితా స్థానాల్లో వరి, సోయా, కంది, మొక్కజొన్న, జొన్న, పెసరి, మినుము తదితర పంటలు ఉన్నాయి. వ్యవసాయ

మిగతా..6లో...

నవతెలంగాణ

# అధిక దిగుబడులు సాధించేందుకు కృషి

నవతెలంగాణ-నేరడిగొండ



రైతులు అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులకు తగు సలహాలు, సూచనలు, అందిస్తూ అవగాహన కల్పిస్తున్నామని ఏఓ బాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. మండలంలో 32 వేల ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగు చేస్తున్నారు. ఖరీఫ్‌లో పత్తి, సోయా, కంది పంటలు ఎక్కువ మొత్తంలో సాగుతున్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు నుంచి మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులకు సమావేశాలు నిర్వహించి, ఖరీఫ్ సన్నద్ధతపై రైతులకు అవగాహన కల్పించాం. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు వాడకంపై అవగాహన కల్పించాం. రైతులకు సస్యరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. క్షేత్ర పర్యటనలు చేసి, రైతులకు సలహాలు, సూచనలు అందజేస్తున్నాం. అదేవిధంగా ప్రతి మంగళ, శు క్రవారల్లో రైతు వేదికల్లో రైతులకు సమావేశం నిర్వహించి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పద్ధతులపై వివరించడం జరుగుతుంది.

# ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి

- జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమశాఖ జిల్లా అధికారి శ్యామ్‌రావు రాథోడ్

నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచేలా కృషి చేస్తున్నామని, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి శ్యామ్‌రావు రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. 2023-24 సంవత్సరానికి లక్ష్యంగా జిల్లాలో 8 వేల ఎకరాలు సాగు చేయాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఇందులో ఇప్పటివరకు 1826 మంది రైతులు సాగు చేయడానికి ముందుకు వచ్చారని తెలిపారు. 4805 ఎకరాలు సాగుకు గుర్తించామని వెల్లడించారు. ఇప్పటికే మొక్కల కోసం రైతులు 3,180 మొక్కలకు డబ్బులు చెల్లించారని అన్నారు.



జిల్లాలో సారంగాపూర్ మండలం బీరవెల్లిలోని నర్సరీలో 70 వేల మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నుండి ఒక్కో మొక్కకు రూ.193 ఖర్చు కాగా, రైతులకు సబ్సిడీపై కేవలం రూ.20కే మొక్కను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఇచ్చిన మొక్కలు నర్సరీలో ఒక సంవత్సరం కాలం పాటు పెరిగి ఒక మీటరు ఎత్తులో ఉంటాయని తెలిపారు. పంట కాలం చేతికి రావాలంటే మూడు సంవత్సరాలు పడుతుందని, ఎకరానికి ఎనిమిది నుంచి పది టన్నులు దిగుబడి వస్తుందని తెలిపారు. ఇప్పటికే సోన్ మండలం పాక్ పట్ల గ్రామ సమీపంలో ఇటీవల ఆయిల్ ఫామ్ పరిశ్రమ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. దీంతో రైతులకు ఈ ఆయిల్ ఫామ్ నుండి నూనె, ముడి సరుకులు స్థానికంగానే తయారు చేసుకోవచ్చన్నారు. రైతులు ఒక ఎకరానికి 50 మొక్కలు 9 మీటర్ల దూరంలో నాటుకోవాలని సూచించారు. అలాగే పట్టు పరిశ్రమపై 100 ఎకరాలు సాగు చేసేలా లక్ష్యం పెట్టుకున్నామని వెల్లడించారు. 56 మంది రైతులను గుర్తించామన్నారు. ఎప్పటికప్పుడు ఆయిల్ ఫామ్ సాగుపై, పట్టు పరిశ్రమపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే డ్రిప్ కోసం 331 మంది రైతులకు 910 ఎకరాలు ఎకరాలకు పరిపాలన ఆమోదం రాగా, 734 ఎకరాలకు ఈ డ్రిప్‌లను సరఫరా చేశామని వెల్లడించారు. ఆయిల్ ఫామ్, పట్టు పరిశ్రమల సాగు లాభసాటిగా ఉంటుందని అన్నారు. రైతులు ముందుకు వచ్చి దీర్ఘకాలికంగా లాభాలు పొందవచ్చని తెలిపారు.

# రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంభించాలి

- వ్యవసాయ విస్తీర్ణ అధికారి గొల్లే లతాభారతి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

నేటి ఆధునిక, సాంకేతిక యుగంలో రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంభించాలని ధనోర(బి) క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి జి.లతా భారతి అన్నారు. వ్యవసాయంలో మెళకువలపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లాభసాటి వ్యవసాయంపై ఆమెతో నవతెలంగాణ మాట్లాడారు. రైతులు విచ్చల విడిగా పురుగుమందులు, ఎరువులను వాడకుండ వ్యవసాయ సిబ్బంది, శాస్త్రవేత్తలు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటించాలన్నారు. రైతులు అధిక మోతాదులో ఎరువులను వాడకుండా ఎకరానికి కేవలం 30కిలోల డీఏపీతో పాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులను వాడాలని సూచించారు. ముఖ్యంగా రైతులు విత్తనాలను విత్తే ముందు ఫాస్పరస్ సోల్యుబుల్ బ్యాక్టీరియా (పీఎస్‌బీ) ద్రావణంతో విత్తన శుద్ధి చేసుకోవాలని అన్నారు. దీంతో పంటకు చీడ పురుగులు తొందరగా ఆశించవని అన్నారు. దనోర(బి), గౌరాపూర్ క్లస్టర్‌లో పత్తి 3,500 ఎకరాలు, సోయా 1900 ఎకరాలు, కంది పంట ఓ 1000 ఎకరాల్లో సాగుచేస్తున్నారని అన్నారు. వ్యవసాయ సిబ్బంది సలహాలు సూచనలు పాటించడంతో ఆర్థికంగా నష్ట పోకుండా, అధిక దిగుబడిని పొందవచ్చునని అన్నారు. ఎరువుల ధరలు ప్రతి ఏటా విపరీతంగా పెరగడంతో రైతులకు పెట్టుబడి భారంగా మారిందన్నారు. దీని నివారణకు రైతులు పశు సంపదను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పశువుల పేడతో సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. సేంద్రియ ఎరువు వాడిన రైతు భూమిలో అది మూడు సంవత్సరాల వరకు పనిచేస్తోందని, రైతులు దీనిని గమనించాలని అన్నారు. మెట్ట, చలక భూముల్లో అధిక సాంద్రత గల పత్తిని సాగుచేయాలని సూచించారు. దీంతో మొక్కలు దగ్గర దగ్గర ఉండటంతో అధిక దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. పత్తిపై పువ్వు కన్పించినప్పుడు గులాబీపురుగు గుడ్లు, వాటి లార్వాల దశలో ఉంటాయని దాని నివారణకు వెంటనే ప్రోఫినోఫాస్ లీటరు నీటికి 1.5 మి.లీ క్రిమి సంహారక మందు పిచికారి చేయాలని పేర్కొన్నారు. రైతులు ఈ పత్తి, సోయాతో పాటు వాణిజ్య పంటలైన ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం మనదేశంలో వంట నూనెను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఆయిల్ ఫామ్ పంటకు అధిక డిమాండ్ ఉందని అన్నారు. నీటి వసతి, బీడు భూములు ఉన్న రైతులకు సైతం ఈ పంటను సాగుచేసువాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.



# ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంటల సాగుకు ప్రోత్సహం

నవతెలంగాణ-బాసర

ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంటలకు సబ్సీడీలను అందిస్తు రైతులను ప్రోత్సహిస్తోందని, బాసర పరిధిలో 60 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ పంటల రైతులు వేసినట్టు ఏఈఓ అజయ్ తెలిపారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. బాసర పరిధిలో 65శాతం మంది వ్యవసాయాధారిత పంటలను పండిస్తున్నారని, మిగతా 35శాతం మంది రైతులు సాగునీటి పద్దతిలో ఖరీఫ్, రబీ పంటలను పండిస్తున్నారని అన్నారు. మండలంలో ప్రధానంగా సోయా, పత్తి, శనగ పంటలను సాగు చేస్తున్నారు. అందులో సోయా బీన్ పంటలు 16 వేల ఎకరాలలో, పత్తి పంటను 14 వందల ఎకరాలలో సాగు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతు బీమా అందజేస్తోంది. అందులో భాగంగానే క్లస్టర్ పరిధిలో రైతు బీమా పొందిన రైతులు 95 మంది ఉన్నారు. వారికి ప్రభుత్వం రూ.4కోట్ల 75 లక్షల పరిహారం చెల్లించింది. మండల పరిధిలోని రెండు క్లస్టర్లలో రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన కల్పించారు. 60 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తున్నారు. ఈ పంటను సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఓసిలకు ఐదు ఎకరాల లోపు ఉంటే 90 శాతం సబ్సిడీ, ఐదు ఎకరాలపైన ఉన్న ఓసీలకు 80శాతం సబ్సిడీని ప్రభుత్వం అందజేస్తోంది. ఆయిల్ ఫామ్ పంట సాగులో అంతర పంటలుగా సోయాబీన్, మిర్చి, పెసర, మినుము, వాటర్ మిలన్ పంటలను సాగు చేయవచ్చు. పంటల సాగులో రైతులకు సలహాలు, సూచనలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు.



# పని ఒత్తిడిలో వ్యవసాయ విస్తరణాధికారులు

- 5వేల ఎకరాలకు ఒక ఏఈఓ
- క్లస్టర్ పరిధిలో 4నుంచి 10గ్రామాలు
- గ్రామస్థాయిలో వ్యవసాయ శాఖకు సహాయకులు కరువు

నవతెలంగాణ-నార్నూర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రతి 5వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారి చొప్పున 2604 మంది ఏఈఓలను నియమించింది. 2017 సంవత్సరం నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు బంధు, రైతుబీమా, రైతు సమగ్ర సర్వే, పంటల నమోదు వంటి ఎన్నెన్నో ప్రతిష్టాత్మక పథకాల అమలును ఎన్నో ప్రయాసాలకోర్చి, అంకిత భావంతో పని చేస్తూ, విధులు నిర్వహిస్తున్నారు.గత కొంత కాలంగా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ విస్తరణ అధికారుల మీద తీవ్రమైన పని భారం మోపబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న ఒక ఏఈఓలు 55 రకాల విధులను, గ్రామస్థాయిలో ఎలాంటి సహాయకులు లేకుండా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ పనులు చేస్తూ వస్తున్నారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక పథకాల నిర్వహణకై వ్యవసాయశాఖకు గ్రామస్థాయిలో సహాయకులను నియమించాల్సిన అవసరం ఉందని వారు బావిస్తున్నట్టు సమాచారం. ఒక ఏఈఓ క్లస్టర్ పరిధిలో 4నుంచి 10 గ్రామాలు ఉంటున్నాయని ఆయా గ్రామాల పరిధిలోని రైతులందరికి వ్యవసాయదారులకు పలు సూచనలు, సలహాలతో పాటు వివిధ రకాల సేవలు అందించాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రొఫెషనల్ అగ్రికల్చర్ డిగ్రీలు చదువుకున్న తాము ఏఈఓలుగా తమ చదువులకు సంబంధం లేని నాన్-ప్రోడక్టివ్ పనులకు తమ అధిక సమయం వెచ్చించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పంటల సర్వే రూల్స్ ప్రకారం పంటల సర్వే కొరకు మహిళా ఏఈఓలు ఒంటరిగా పంటచేనుల చుట్టూ తిరిగి సర్వే చేయడం వారి భద్రతకే ప్రమాదకరంగా ఉందని, గ్రామ స్థాయిలో ఒక సహాయకుడు ఉంటే పంటల సర్వే సమయంలో మహిళా ఏఈఓలకు సహాయకారిగా ఉంటాడని వారు పేర్కొంటున్నారు.

## గ్రామ సహాయకులు కావాలి ...

**సాయికృష్ణ ఏఈఓ**
**క్లస్టర్ తాడిహత్నూర్**



నా పరిధిలో 7 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 1600 మంది రైతులకు సంబంధించిన 50 రకాల పనులను నిర్వర్తిస్తున్నాను. క్షేత్ర స్థాయిలో సహాయకులు లేకపోవడం ఇబ్బందికరంగా ఉంది. రైతుబంధు, రైతు బీమా, పీఎం కిసాన్ వంటి పథకాల అమలులో భాగంగా రైతుల జిరాక్స్ పేపర్లను కూడా మేమె గ్రామాలకు వెళ్లి తెచ్చుకుంటున్నాం. గ్రామ స్థాయిలో సహాయకులను ఇచ్చి ఇలాంటి నాన్-టెక్నికల్ పనులను వారితో చేయిస్తే మేము రైతులకు సరైన అవగాహన కల్పిస్తూ పంట దిగుబడులు పెంచే టెక్నికల్ అంశాలపై ఎక్కువగా దృష్టి సారించే అవకాశం ఉంటుంది.

# దీర్ఘకాలిక పంట రకాలను వేసుకోవద్దు

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

ఖరీఫ్ పంట సమయం దాటి పోతున్న క్రమంలో రైతులు దీర్ఘకాలిక రకాలను కాకుండా స్వల్పకాలిక వరి రకాన్ని వేసుకోవాలని ఏఓ ఆసం రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన నవతెలంగాణాతో మాట్లాడారు. మండలంలో 16 వేల 5 వందల ఎకరాలు సాగు అంచనా కాగా, వర్షాదారం ఆదారంగా 2వేల 500 ఎకరాల్లో పత్తి పంట వేశారని తెలిపారు. 3వేల ఎకరాల్లో మొక్కజొన్న, 500 ఎకరాల్లో ఇతర పంటలు వేసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈసారి జలవనరుల్లో ఆశించిన స్థాయిలో నీరు చేరలేదన్నారు. వరిసాగు కోసం బావులు, బోరుబావుల కింద కొంత మంది రైతులు నారుమళ్లను సిద్దం చేసున్నారని అన్నారు. కాలువల ఆధారంగా సాగు చేసుకునే రైతులు ఇంతవరకు నారుమళ్లను సిద్దం చేసుకోలేదని తెలిపారు. ఆలస్యంగా నాట్లు వేసుకునే రైతులు ప్రభుత్వం గుర్తించిన స్వల్పకాలిక రకాలైన 1010, 1001, ఆర్ఎన్ఆర్ వంటి వాటిని ఎంచుకోవాలన్నారు. దీర్ఘకాలిక రకాలైన రైతుమిత్ర, జైశ్రీరాం, సాయిరాం వంటి వంగడాల వరి సాగు చేసుకోవద్దని తెలిపారు. ఏ పంటలకైనా మోతాదుకు మించి ఎరువులు వాడొద్దని, ఏవమైనా తెగుళ్ల సోకితే వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి మంచి దిగుబడులు పొందాలని వివరించారు.



# ఎరువుల కొనుగోళ్లు ఎప్పటికప్పుడు నమోదు చేయాలి

- గ్లైపోసెట్ విక్రయిస్తే చర్యలు
- బోధన్ ఇన్‌చార్జి ఏడీఏ సంతోష్

నవతెలంగాణ-బోధన్



ప్రయివేటు ఫర్టిలైజర్స్ వ్యాపారులు, ప్రాథమిక సహకార సంఘాల వారు తాము విక్రయించే ఎరువులను పీఓస్ మిషన్‌లో రైతుల ఆధార్‌తో నమోదు చేయాలని బోధన్ డివిజన్ ఇన్‌చార్జి ఏడీఏ సంతోష్ పేర్కొన్నారు. వ్యవసాయ ప్రత్యేక సంచికలో భాగంగా ఆయన బుధవారం నవతెలంగాణతో మాట్లాడారు. ఆయన వ్యవసాయ శాఖ ద్వారా చేస్తున్న సేవలను వివరించారు. బోధన్ నియోజక వర్గంలో 82,525 ఎకరాల్లో వరి, 14,937 ఎకరాల్లో సోయాపంటను సాగుచేస్తున్నారని తెలిపారు. బోధన్ మండలంలో 31,909 ఎకరాల్లో వరి, 10,023 ఎకరాలో సోయా, ఎడపల్లి మండలంలో 12,298 వరి, 36 ఎకరాల్లో సోయా, రెంజల్ మండలంలో 13,709 ఎకరాల్లో వరి, 4792 ఎకరాల్లో సోయా, నవీపేట్ మండలంలో 24,609 ఎకరాల్లో వరి, 86 ఎకరాల్లో సోయా పంట సాగు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే కందులు బోధన్ నియోజకవర్గంలో 8690 ఎకరాలలో పండిస్తున్నారని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని రెంజల్, బోధన్ మండలాల్లో గల 350 ఎకరాల్లో పత్తి పంట సాగు చేస్తున్నట్టు తెలిపారు.

**నిషేధిత మందులు విక్రయిస్తే చర్యలు..**

ప్రభుత్వం విక్రయాలు నిలిపివేసిన గ్లైపోసెట్ గడ్డి మందును ఎవరైనా వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇది ఆరోగ్యానికి హానికరమని, క్యాన్సర్‌కు కారకమని కనుక ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు. అందులో భాగంగా ప్రతి ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీలు చేస్తున్నామన్నారు. ఏఈఓలు రైతు వేదికల్లో రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రైతూ తప్పనిసరిగా పీఓస్ యంత్రంలో ఆధార్ కార్డు నమోదు చేసుకుని ఎరువులు తీసుకోవాలని సూచించారు. గత సంవత్సరం నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేసిన మందుల దుకాణాలపై ఐదు కేసులు నమోదు చేయగా రెండు పరిష్కరమయ్యాయని, 3 కేసులు విచారణలో ఉన్నాయని అన్నారు. ఈ సంవత్సరం ఒకే ఒక కేసు నమోదు అయిందన్నారు.

## పొర్లుదండాలతో పంచాయతీ కార్మికుల నిరసన

నవతెలంగాణ- ఆసిఫాబాద్

డిమాండ్ల పరిష్కారం కోసం గత పది రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు 11వ రోజు ఆదివారం కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో పొర్లు దండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. 11 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె పలువురిని ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో మాట్ల రాజు, సమ్మయ్య, మహేష్, నగేష్, వెంకటేష్, సోము, జుగాడి రావు, రాము, దుర్గయ్య పాల్గొన్నారు.

**సిర్పూర్(టి):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనియెడల పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని గ్రామపంచాయతీ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గణేష్ హెచ్చరించారు. పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె నాటికి పదకొండో రోజుకు చేరుకుంది. ఆదివారం బిక్షాటన చేపట్టి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని, జీవో నెంబరు 60 ప్రకారం వేతనాలను పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మంతెన లక్ష్మి, తార, దుర్గ, నీలమ్మ, సుజాత, నాగేష్, యస్.మారుతీ, భీమయ్య, రమేష్, రాజన్న.తదితరులు పాల్గొన్నారు.

**చింతలమానేపల్లి :** మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు ఆదివారం ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించే వరకు పోరాడుతామని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విలాస్, రవి, శంకర్, శ్యామరావు, వెంకటి, జ్ఞానయ్య, రాకేష్, ఆయిల్ల వెంకటి, గోలేటి పొట్టి, తదితరులు పాల్గొన్నారు.

# సాగు లక్ష్యాన్ని సాధించేందుకు కృషి

- జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్

నవతెలంగాణ-నిర్మల్



జిల్లాలో వ్యవసాయ సాగు లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్ అన్నారు. జిల్లాలోని వ్యవసాయంపై నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. పంటలపై రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. జిల్లాలో 4లక్షల పదివేల ఎకరాలలో ఈ ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు కానున్నాయి. వరి 90 వేల ఎకరాలు, సోయా లక్ష, మొక్కజొన్న 10 వేలు ఎకరాలు సాగు చేస్తున్నారు. అలాగే మిగతా పంటలు రైతులు పండిస్తున్నారు. ఈ మేరకు జిల్లాకు సరిపడా ఎరువులు సమృద్ధిగా ఉన్నాయి. సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేస్తుంది. యూరియా 1,7121 టన్నులు, డీఏపీ 8,200 టన్నులు, కాంప్లెక్స్ 9వేల టన్నులు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే రైతులకు వీటిని సరఫరా చేస్తున్నాం. రైతుబంధు కింద 1,64,198 మంది రైతు ఖాతాలలో రూ. 1,160 కోట్లు జమ చేయడం జరిగింది. మరో 30 వేల మంది రైతులకు రూ.75 కోట్లు రైతుబంధును వారి ఖాతాల్లో త్వరలో జమ కానున్నాయి. నకిలీ విత్తనాలు విక్రయాలు జరగకుండా అన్ని తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్‌తో ఇప్పటికే పలుమార్లు తనిఖీలు నిర్వహించామన్నారు. సేంద్రీయ ఎరువులపైన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ పంటలను పండిస్తున్నారు. ప్రభుత్వం నిషేధించిన మందుల విక్రయాలు నియంత్రించాము. జిల్లాలో పంటల సాగు సమగ్రంగా జరిగేలా 72 మంది ఏఈఓ ఇతర సిబ్బందితో క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన అవగాహన కల్పిస్తూ, సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందిస్తున్నాం. ఏవైనా ఫిర్యాదులు వస్తే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. ఇప్పటి వరకు రైతు బీమా కింద 570 మంది రైతులు మృతి చెందగా బాధిత కుటుంబాలకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందజేశాం. రాష్ట్రంలోనే జిల్లా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలిపేందుకు అందరి సమన్వయంతో కృషి చేస్తున్నామని అన్నారు.

# రైతులు మెళకువలను పాటించాలి

- మండల వ్యవసాయ అధికారి మహేందర్

నవతెలంగాణ-తలమడుగు



వ్యవసాయ రంగంలో రైతులు మెలుకువలను పాటించాలని, అప్పుడు వ్యవసాయంలో మంచి దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి మహేందర్ అన్నారు. పంటల సాగులో రైతులకు పలు సూచనలు చేస్తు నవతెలంగాణతో మాట్లాడారు. వ్యవసాయాధికారుల సలహాలు సూచనలు పాటించాలని ఈ సంవత్సరం ఖరీఫ్ పంట సాగులో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి, ఖరీఫ్ సాగులో వివిధ పంటలు సాగు చేస్తున్న మెలుకువలను తెలుసుకోవాలన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సాగులో మండలంలో పత్తి సాగు 30 వేల ఎకరాలు సాగు చేయగా, కంది పంట 4వేల ఎకరాలు, సోయ 2 వేల ఎకరాలు, ఖరీఫ్ పంటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు ఎప్పటికప్పుడు తెలుసుకొని, ఎరువులు, పిచికారి మందులు వాడి నట్లయితే, రైతులకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ప్రస్తుత తరుణంలో చీడపీడల నివారణ లేదని తెలిపారు. నల్ల రేగడి భూమిలో మూడుసార్లు, ఎర్ర నేలల్లో నాలుగుసార్లు డీఏపీ, యూరియా, పొటాష్ కలిపి పంటల పెరుగుదలను చూసి ఎరువుల వాడుకోవాలన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంటలో 659 పత్తి రకం విత్తనాలు అధిక సంఖ్యలో రైతులు నాటినట్లు తెలిపారు. అదేవిధంగా 659 పత్తి రకం విత్తనాలు మార్కెట్‌లో కొరత ఏర్పడినట్లు తెలిపారు. మండలంలో నకిలీ విత్తనాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి దుకాణాలలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎరువులు, విత్తనాలు, పిచికారి మందులు, నాసిరకంగా అమ్మకాలు జరిగినట్లయితే మందుల దుకాణాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. మండల రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పుడు తప్పకుండా రసీదులు పొందాలన్నారు. రైతులకు ఎలాంటి అనుమానాలు వచ్చిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. జులై 10 తేదీ నుంచి 18 వయస్సు నుంచి 59 సంవత్సరాల వయసుగల రైతులు తమ పట్టా పాస్‌బుక్ జిరాక్స్ ఆధార్ నామిని ఆధార్ జిరాక్స్ కాపీలను తప్పకుండా ఏఈఓలకు అందజేసి ప్రభుత్వం అందజేస్తున్న రైతుబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల రైతులను కోరారు.

# అధిక దిగుబడులకు పెంచేందుకు కృషి

- మండల వ్యవసాయాధికారి రవీందర్

నవతెలంగాణ-తాంసి



రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తున్నామని మండల వ్యవసాయాధికారి రవీందర్ అన్నారు. తాంసి, భీంపూర్ మండలాల వ్యవసాయాధికారి రవీందర్‌తో నవతెలంగాణతో మాట్లాడారు. తాంసి మండలంలోని 17,171 ఎకరాల్లో సాగు భూమి ఉంది. వర్షాకాలంలో పంట సాగు పత్తి సాగు 14,599 ఎకరాలు, కందులు 1,399 ఎకరాలు, సోయా 1,170 ఎకరాలు భీంపూర్‌లో సాగు భూమి 30,309 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. పత్తి 25,690 ఎకరాలు, కందులు 3,363 ఎకరాలు సోయా పంట 1,138 ఎకరాల్లో పంట వేశారు. రైతులు వేసవి వర్షాకాలంలో వేసుకుని పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేశాం. ముఖ్యంగా ఖరీఫ్‌లో వేసే పత్తి, సోయా, పంటలు పండించే రైతులకు, రైతు వేదిక భవనాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ఎరువులు, పిచికారి మందుల వాడకంపై సూచనలు చేశాం. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై చర్యలు తీసుకునేందుకు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాము. అనుమతులు ఉన్న సీడ్స్, పెస్టిసైడ్ ఎరువుల దుకాణాల్లో మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు, మందులకు బిల్లులు తీసుకోవాలని రైతులకు సూచించాము. అనుమతి లేని గడ్డి మందును ఎట్టి పరిస్థితుల్లో రైతులు వాడకుండా నివారించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమా పథకంలో వివిధ కారణాలతో మృతి చెందిన రైతులు, తాంసి మండలంలో 117 మంది రైతులకు రూ.5కోట్ల 85 లక్షల రైతుబీమా డబ్బులు లబ్దిదారుని కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. భీంపూర్ మండలంలో 191 మంది రైతులకు రూ.9కోట్ల 55 లక్షల రైతుబీమా పథకంలో రైతు కుటుంబానికి ఇవ్వడం జరిగింది. తాంసి మండలంలో రైతుబంధు లబ్దిదారులు 4,795 మంది రైతులకు రూ.6.03 కోట్లు, భీంపూర్ మండలంలోని రైతుబంధు కలిగిన రైతులు 6,418 మంది రైతులకు రూ.9.39 కోట్లు రైతు బ్యాంక్ ఖాతాల్లో జమ కావడం జరుగుతుందని అన్నారు. వేసవి కాలంలో వేసిన పంటలు అకాల వర్షాల కారణంగా నష్టం పోయిన పంటలను ఏఈఓలతో సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగింది. రైతులకు మేము మా సిబ్బంది అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సహకార సంఘం సొసైటీ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- సరైన సమయంలోనే పంటల సాగు జరిగింది
- సరైన మెళుకువలు పాటిస్తే అధిక దిగుబడి
- వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధానశాస్త్రవేత్త డా.శ్రీధర్‌చౌహాన్



**నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్**

పంట కాలం ఆలస్యమైందని అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సరైన సమయంలోనే పత్తి, సోయా, కంది తదితర పంటల సాగు జరిగిందని జిల్లా వ్యవసాయ పరిశోధనస్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.శ్రీధర్‌చౌహాన్ అన్నారు. జిల్లాలో పత్తి 3.57లక్షల ఎకరాల్లో పత్తి, 85వేల ఎకరాల్లో సోయా, 50వేల ఎకరాల్లో కంది పంటలు సాగవుతున్నాయి. పత్తి రెండు ఆలస్యమైనప్పటికీ జులైలో మూడు రోజుల పాటు కురిసిన వర్షాలతో చాలా వరకు మేలు జరిగిందని, ప్రస్తుతం సాధారణ వర్షపాతం నమోదైందని వివరించారు. ప్రస్తుతం పత్తి అంతర కృషి జరగాలని, కలుపు లేదంటే గడ్డిమందును పిచికారి చేయాలని సూచించారు. పత్తి సాగులో వివిధ మెళుకువలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని వివరించారు.పత్తిలో పాటించాల్సిన మెళుకువలు ఇవి పత్తి మొలకెత్తిన 3 నుంచి 4వారాల సమయంలో అన్ని రకాల గడ్డిజాతుల నిర్మూలనకు క్విజాలోపస్ ఇథైల్(400మి.లి) లేదా ప్రొపాక్విజాపాన్(10శాతం 250మి.లి) పైరిథయోబాక్ సోడియం (10శాతం ద్రావకం 230మి.లి లేదా 500మి.లి)పైరిథయోబాక్ సోడియం 6శాతం, ఫిజాలోఫాప్ పి ఇథైల్ 4 శాతం మిశ్రమ ద్రావకం ఏదో ఒకదానిని 150-200లీటర్ల నీటిలో కలిపి సాధ్యమైనంత వరకు కలుపు మీద మాత్రమే పడేటట్లు పిచికారి చేయాలి. కలుపు మందులతోని పూర్తిగా కలుపు నిర్మూలన కాదు కాబట్టి సమయానుకూలంగా ప్రతి 10 నుంచి 15రోజులకు ఒకసారి గొర్రు,గుంటకలతో 60 నుంచి 70 రోజుల వరకు దఫాలుగా అంతరకృషి చేయాలి. దీని వలన మొక్క ఎదుగుదల భాగా ఉండి నేలలో ఎక్కువ కాలం పాటు తేమ నిల్వ ఉండి అధిక దిగుబడులు సాధించడానికి దోహదం చేస్తుంది. వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణ స్థాయిలో కన్నా తక్కువగా వర్షాలు నమోదయ్యే అవకాశాలున్నాయి. కనుక అధిక దిగుబడిని మధ్యకాలిక లేదా స్వల్ప కాలిక రకాలను వర్షాధారంగా సాగు చేసుకోవాలి. తేమ నిల్వపై వర్షాధారంగా సాగు చేసే రైతులు బోదెలు, కాల్వల పద్దతి లేదా వెడల్పైన మడేలు, కాల్వల పద్ధతిన సాగు చేసుకుంటే మధ్యస్థ,తేలిక నేలల్లో అధిక దిగుబడిని సాధించుకునే అవకాశం ఉంటుంది. పత్తిని ఏకపంటగా కాకుండా కందిని 4:1 లేదా 6:1 లేదా 8:1నిష్పత్తిలో వేసుకుంటే వర్షాధారంగా అధిక నికర ఆదాయాన్ని పొందవచ్చు. ఏదేని కారణంతో ప్రధాన పంట దెబ్బతిన్నా అంతర పంటద్వారా కొంతైనా దిగుబడిని తీసుకొనే అవకాశం ఉంటుంది. పత్తిలో స్వల్ప అంతర పంటగా మధ్యకాలిక కంది రకాలైన వరంగల్, కంది -1(డబ్ల్యూఆర్‌జీఈ -97) మారుతి (ఐసీపీ8863), ఉజ్వల (పీఆర్‌జీ176)లాంటి వాటిని ఎంపిక చేసుకోవాలి.పత్తిలో ఎకరాకు 50కిలోల డీఏపీ లేదా 150కిలోల సింగిల్ సూపర్ పాస్ఫరేట్‌ను ఆఖరు దుక్కిలో వేసి కలియ దున్నాలి. పైపాటుగా యూరియా, పొటాష్ ఎరువులను (25+10కిలోల) చొప్పున ఎకరాకు నాలుగు సార్లు విత్తిన 20, 40,60, 80రోజుల వరకు ప్రతి 20రోజులకు ఒకసారి భూమిలో తేమను అనుసరించి వేసుకోవాలి. మొక్కలకు దగ్గరగా 5నుంచి 10సె.మిలోతుగా పడేటట్లు వేసుకోవాలి. -తేలిక చెలుక భూముల్లో సాగు చేస్తే , పత్తి విత్తిన 30రోజుల సమయంలో లీటర్ నీటికి 2గ్రాముల జింక్‌సల్ఫేట్‌ను పిచికారి చేయాలి.అలాగే 15రోజుల వ్యవధిలో లీటరు నీటికి 2గ్రామాలు జింక్ సల్ఫేట్, 1.5గ్రాముల బోరాక్స్ కలిపి పిచికారి చేయాలి.అధిక వర్షాలు బెట్ట పరిస్థితిలో అవసరాన్ని బట్టి లీటరు నీటికి 5గ్రాముల యూరియా లేదా మల్టి-కె (17-0-45ఎన్‌పీకే) లేదా పాలీఫిడ్ (19-19)లేదా 20-20-20 ఎన్‌పీకే మొదలకు నీటిలో కరిగే పోషకాలను పిచికారి చేసుకుంటే పైరు ఎదుగుదల బాగుంటుంది.విత్తిన మొదటి 60రోజుల్లోపు ఆశించే విధంగా రసం పీల్చే పురుగుల నివారణకు పత్తి కాండానికి మందు పూత పద్ధతి (స్టెమ్ అప్లికేషన్)ని పట్టించాలి. దీనికి గాను మొనో క్రొటోఫాస్ నీరు 1:4 నిష్పత్తిలో లేదా ఫ్లోనికామిడ్ 1:20నిష్పత్తిలో కలిపి విత్తనం 30, 45 లేదా 60రోజులకు పత్తి కాండానికి పైభాగాన ఉన్న లేత ఆకుపచ్చని భాగంలో బొట్టులా పూసి పురుగులను నివారించాలి. అవసరాన్ని బట్టి 5శాతం లేత గింజల కషాయం లేదా 5మి.లీటర్ల వేపనూనె (1500పీపీఎం)లీటరు నీటికి, ఒక మి.లీటరు సాండోవిట్ జిగురు మందుతో కలిపి పిచికారి చేయాలి. పత్తి పంట సాగు చేసిన 45రోజుల నుంచి గులాబీ రంగు పురుగు నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పత్తిపంట పూత దశకు చేరుకోగానే గులాబీ రంగు పురుగుకు సంబంధించిన లింగాకర్షకబుట్టలను ఎకరానికి నాలుగు అమర్చుకోవాలి. వీటి ద్వారా పురుగు ఉధృతిని గమనిస్తూ మూడు రోజులకు 24చొప్పున పురుగులు లేదా అంతకన్నా ఎక్కువగాని బుట్టలలో గమనించిన వెంటనే లీటరు నీటికి 2మి.లీటర్ల ప్రొఫెనోఫాస్ లేదా 1.5గ్రాముల థయెడికార్బ్ లేదా 2మి.లీటర్ల క్లోరిపైరిపాస్ మందులను ఒకటి లేదా రెండు సార్లు ఏడు నుంచి పది రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.మాస్‌ట్రాపింగ్ పద్ధతిలో గులాబీ రంగు ఉధృతిని తగ్గించడానికి ఎకరానికి 8 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పై చర్యలతో పాటు పైరు మొదటి పూత దశలో ఆశించే గులాబీ రంగు పురుగు గుడ్డిపూలను ఎప్పటికప్పుడు ఏరి నిర్మూలించాలి. ఇలా పైరు 45నుంచి 75 రోజులవరకు దాదాపు 25 రోజుల గుడ్డిపూలు ఏరి నిర్మూలించనట్లయితే గులాబీ నష్టాన్ని నివారించుకోవచ్చు.తద్వారా రసాయన మందుల ఖర్చు కూడా తగ్గుతుంది.అధిక సాంద్రత పద్ధతిలో (హెచ్‌డీపీఎస్ పద్ధతి) విధానంలో 90+15సె.మి లేదా 80+20సె.మి లేదా 75+30సె.మి దూరంలో విత్తుకొని ఎకరానికి 19వేల నుంచి 25వేల మొక్కలు ఉండేటట్లు చూసుకోవాలి. పత్తి పంట ఎదిగే దశలో శాఖీయ కొమ్మలను అదుపులో పెట్టుకోవడానికి 40 నుంచి 60, 80రోజులకు మెపిక్వాట్ క్లోరైడ్‌లను అభివృద్ధి నిరోధక మందును లీటరు నీటికి 1-1.5మి.లీటర్ చొప్పున మొక్క ఎదుగుదలను దృష్టిలో పెట్టుకొని పిచికారి చేయాలి. లేనిచో అధిక సాంద్రత పత్తిసాగులో లబ్ధిచేకూరే అవకాశం లేదు. తేలిక పాటి మధ్యస్థ భూముల్లో పత్తి సాగులో ఉత్పాదకతను పెంచుకొను విధానంలో అధిక సాంద్రత పత్తి సాగు విధానం (హెచ్‌డీపీఎస్ కాటన్) ఒక అవకాశంగా ఉంది. కనుక అలాంటి నేలల్లో ఈ పద్ధతిని అనుసరించి అధిక దిగుబడిని సాధించుకోవాలి. పొట్టిగా పెరిగి త్వరగా కాతకు వచ్చే రకాలను ఎంచుకోవాలి. కొన్ని ప్రముఖ ప్రయివేటు కంపెనీ వారు ఈ పద్ధతికి అనుకూలంగా ఉండే రకాల మార్కెటింగ్ చేయడం జరుగుతుంది.

# నాణ్యమైన ఆహారం కోసం



- 'ఆర్‌డీఆర్ 1200' నూతన వరి వంగడం ఆవిష్కరణ
- రుద్రూర్ వ్యవసాయ పరిశోధనకు ఘనత
- త్వరలో రైతులకు ఈ రకంపై అవగాహన

**నవతెలంగాణ-వర్ని**

రైతులకు అతి తక్కువ కాలంలో అధిక దిగుబడి వచ్చేలా నూతన వరి వంగడాలకు జీవం పోస్తున్నారు రుద్రూర్ ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన స్థానము శాస్త్రవేత్తలు. మన జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏండ్లుగా బీపీటీని సాగుచేస్తున్న విషయం తెలిసిందే. దీనికి దోమపోటుకు, అగ్గి తెగుళ్లు సోకే అవకాశం ఎక్కువ. ఇందుకు ప్రత్యామ్నాయంగా రుద్రూర్ శాస్త్రవేత్తలు మరో వరి వంగడం రకానికి జీవం పోశారు. 'ఆర్‌డీఆర్ 1200' అనే సన్న రకం వరి వంగడాన్ని రూపకల్పన చేశారు. రాష్ట్రస్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం వరి పరిశీలనలో ఇది ఆమోదం పొందింది.

రుద్రూర్ మండలంలోని అక్బర్‌నగర్ గ్రామంలో వరి పరిశోధన కేంద్రాన్ని నిజాం ప్రభుత్వ పరిపాలనలోనే ఏర్పాటయ్యింది. నిజాంసాగర్ ప్రాజెక్ట్ ఉండటంతో ఈ పరిశోధన కేంద్రం ద్వారా ఇక్కడి రైతులకు పలు రకాల పంటల సాగు విధానంపై అవగాహన కల్పిస్తూ.. రైతులు శాస్త్రవేతల విధానాన్ని పాటించి పంటలు సాగు చెస్తూ రాబడి పొందాలన్నదే ఈ పరిశోధన లక్ష్యం. ఈ పరిశోధన కేంద్రంలో 22 మంది శాస్త్రవేత్తలు పనిచేస్తారు. ప్రతి పంటపై కొత్త విధానంతో ముందుకు సాగుతున్నారు. ఇందుకు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి పరిశోధన కేంద్రానికి నూతన భవన నిర్మాణాలను, ఫుడ్ టెక్నాలజీ కళాశాలను కుడా అయన అధ్వర్యంలో ఏర్పాటు చేశారు.



రుద్రూర్ ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన స్థానము

**ఈ ఏడాది మూడు సన్నరకం వంగడాలకు రూపకల్పన**

రుద్రూరు వరి పరిశోధన కేంద్రంలో డా.శ్రీధర్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు మూడు సన్నరకం వరి వంగడాలకు రూపకల్పన చేశారు. కొత్త సన్న రకం వరి వంగడాలతో అధిక దిగబడి పొందేలా శాస్త్రవేత్తలు కృషి చేసి సాధించారు. రైతులకు అధిక దిగుబడి వచ్చేలా రూపకల్పన చేసిన 'ఆర్‌డీఆర్ 1200' సన్నరకం వరి వంగడం రాష్ట్రస్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం వరి పరిశీలనలో ఆమోదం పొందింది. ఈ రకం వరి దోమపోటు, అగ్గి తెగులును తట్టుకునే జన్యు సామర్థ్యం కలిగి ఉందని నిర్ధారణ అయ్యింది. ఈ రకం వంగడాన్ని రైతులకు ప్రయోగాత్మకంగా పండించేందుకు ప్రణాళిక రూపొందించారు.

**మొదట 300 రైతులకు అందజేత..**

రుద్రూరు వరి పరిశోదన కేంద్ర శాస్త్రవేత్తలు కనుగొన్న ఈ సన్నరకం వంగడాలను రాష్ట్రంలో 300ల మంది రైతులకు చిన్న బస్తాలతో కూడిన విత్తనాలను పంట పండించేలా పంపినట్టు వివరించారు. ఒక్కో రైతు పది గుంటల్లో పండించాలని తెలిపారు. ప్రతి జిల్లా వారీగా ఈ రకం విత్తనాలను ఏరువాక, విజ్ఞాన కేంద్ర వ్యవసాయ శాఖల సమక్షంలో అందజేయనున్నట్టు శాత్రవేత్తలు తెలిపారు. రైతుల పొలాల్లో పరిశీలన తదుపరి రైతుల సందేశంతో పూర్తి స్థాయిలో అందరికీ ఈ రకం వంగడాలను అందించనున్నట్టు సమాచారం.

**మూడు నెలల 25 రోజుల్లో కోతకు..**

రైతులు ప్రతి వానాకాలం, యాసంగిలో కూడా రాష్ట్ర వ్యప్తాంగా బీపీటీ వరి రకం సాగుచేస్తున్న విషయం తెలిసిందే. ఈ పంట పలు రకాల తెగుళ్లకు తట్టుకోలేకపోవడంతో అన్నదాతకు పెట్టబడి ఎక్కువ.. దిగుబడి తక్కువగా వస్తుంది. అందుకు రుద్రూర్ వరి పరిశో ధకులు అగ్గి తెగులు, దోమపోటు తెగులును తట్టుకునే కొత్త వంగడాలను తీసుకురావాలని పరిశోధనలు చేపట్టారు. అందులో భాగంగానే సన్నరకం గింజ కలిగి 135 నుంచి 140 రోజులతో రైతు చేతికొచ్చి వరి వంగడానికి రుపకల్పన చేశారు.



**ఆర్‌డీఆర్ 1200తో నాణ్యమైన ఆహారం**

ఆర్‌డీఆర్ 1200 కొత్తరకం వరి వంగడం రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందింది. జేజీఎల్ 3844, యెన్‌ఎల్‌ఆర్ 34449లతో సంకరం పరచి ఈ వంగడాన్ని రూపకల్పన చేశాం. అతి సన్నగింజగా ఉండి, సుమారు 22 శాతం పిండి పదార్ధం కలిగి నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుంది. నూక శాతం అతి తక్కువగా వస్తుంది. దీనిని బీపీటీకి ప్రత్యామ్నాయంగా సాగు చేయవచ్చు. దోమపోటుకు, అగ్గి తెగులుకు తట్టుకుంటుంది.

– డా.శ్రీధర్, వరి పరిశోధన శాస్త్రవేత్త.

నవతెలంగాణ

## ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి

**నిర్మల్ :** ప్రజలకు పోలీసులు నాణ్యమైన సేవలు అందించాలని డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. ఆదివారం సోన్ పోలీస్ స్టేషన్‌ను ఆదివారం సందర్శించి, స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలన్నారు. వారు తీసుకొచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, న్యాయం పొందేలా చేయాలని సూచించారు. కార్యక్రమంలో సోన్ సీఐ నవీన్ కుమార్, ఎస్సైలు సంతోషం, రవీందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కర్షకుల కష్టం..తీరాలి నష్టం..!

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు ఇప్పటికే వీటికి కావాల్సిన ఎరువులు, పురుగు మందులు తదితర వాటిని అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం రోజుల వ్యవధిలో కురుస్తున్న వర్షం పంటలకు అనుకూలంగా ఉన్నా ప్రాజెక్టులకు మాత్రం జలకళ రావడం లేదు. వర్షాలు ముగియగానే అనేక మంది రైతులు సాగునీటి ప్రాజెక్టులపై ఆధారపడుతుంటారు. కిందటేడాది ఈ సమయానికి ప్రాజెక్టులన్ని జళకలను సంతరించుకున్నాయి. కొన్ని ప్రాజెక్టుల్లో నీటి మట్టం ప్రమాదకర స్థాయికి చేరుకొని సమీప గ్రామాలు, పంటపొలాలను వరద ముంచెత్తిన పరిస్థితులు కనిపించాయి. ఈ ఏడాది వర్షాలు ఆ స్థాయిలో లేకపోయినా.. ప్రాజెక్టులు నిండే వరకైనా కురవాలని అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు. ఒకవేళ ప్రాజెక్టులు నిండకపోతే ఎదిగిన పంటలకు నీళ్లివ్వడం కష్టంగా మారుతుందని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో లోటు వర్షపాతమే నమోదు కావడం రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తోంది.



## అడెల్లి ఆలయాన్ని దర్శించుకున్న పట్టణ సీఐ



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని అడెల్లి పోచమ్మ ఆలయాన్ని ఆదివారం నిర్మల్ పట్టణ సీఐ పురుషోత్తం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి మొదటి సారిగా వచ్చిన సందర్భంగా ఆలయ చైర్మన్ చందు సీఐ దంపతులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పురుషోత్తంరావు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ రమణారావు ఉన్నారు.

రైతులకు ఏరువాక శుభాకాంక్షలు

ఆదిలాబాద్ జిల్లా రైతులకు, ప్రజలకు
ప్రజాప్రతినిధులకు, నాయకులకు
అధికారులకు
ఏరువాక శుభాకాంక్షలు

వినాయక
సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్
డోర్ నెం : 1-112, సుంకిడి, మం : తలమడుగు, జి : ఆదిలాబాద్

ప్రో॥ మేకల తిరుపతి
94926 95556

---

రైతులకు ఏరువాక శుభాకాంక్షలు

ఆదిలాబాద్ జిల్లా రైతులకు, ప్రజలకు
ప్రజాప్రతినిధులకు, నాయకులకు
అధికారులకు
ఏరువాక శుభాకాంక్షలు

మా వద్ద: అన్ని కంపెనీల ఏరువులు, పురుగు మందులు,
విత్తనాములు, నాణ్యామైనవి సరసమైన ధరలకు లభించును.

తోట ప్రమోద్
ప్రొపరైటర్

శ్రీ సాయిలింగి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్
గ్రామం : లింగి, మం : తలమడుగు, జిల్లా : ఆదిలాబాద్. ఫోన్ : 9550975605

---

రైతు సోదరులకు శుభాకాంక్షలు

మట్టితో మమేకమై ఆరుగాలం శ్రమించి,
హలాలు పట్టి పొలాలు దున్ని నేల తల్లి కడుపులో
బంగారు పంటలు పండించే రైతు సోదరులకు శుభాకాంక్షలు...

రైతురాజ్యాన్ని నిర్మిద్దాం.. రైతు ప్రగతిని స్వాగతిద్దాం.....

అగ్రి డీలర్స్ అసోసియేషన్ - ఇచ్చోడ

---

వ్యవసాయం ప్రతిక్షణం ఎగిసిపడే కెరటం
ప్రపంచానికి సాయం చేయడానికి
ప్రతిసారి పడి లేస్తుంది అందుకే అది అమృతం...
అందరికీ రైతన్న ఆదర్శం

రైతులకు ఏరువాక
శుభాకాంక్షలు

తోట చంద్రకాంత్
సెల్: 9652529651

HASSAIN HUSSAIN SEEDS & PESTICIDES
DEALERS: SEEDS & PESTICIDES & FERTILIZERS
D.No. 1-13/2, Vill. SAILINGI, Mdl. Talamadugu, Dist: ADILABAD

---

గుడిహత్నూర్ మండల రైతన్నలకు ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
ఏరువాక శుభాకాంక్షలు.

DNT FPCL
DNT FARMERS PRODUCER COMPANY LIMITED
CIN NO-(U01110TG2017PTC119547) Mdl-Gudihathnoor Dist-Adilabad
DR.NO.6-127/4

---

రైతన్నలకు ఏరువాక
శుభాకాంక్షలు

ఆరుగాలం కష్టపడి తమ రక్తాన్ని చెమటగా మార్చి సిరుల సంపదలను సృష్టించి
దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు ఏరువాక శుభాకాంక్షలు.

మా వద్ద : అన్ని కంపెనీల ఎరువులు, పురుగు మందులు,
విత్తనములు, నాణ్యమైనవి సరసమైన ధరలకు లభించును.

ప్రొ॥ రెబ్బతి మోహన్
సెల్ నెం.9922334901
9704790365

SRI SAI SEEDS, PESTICIDES & FESTILIZERS
DEALERS: SEEDS & PESTICIDES & FERTILIZERS
Vill: SAILINGI, Mdl: Talamadugu, Dist: ADILABAD

---

ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు, రైతు సోదరులకు
వ్యవసాయ అధికారులకు,
కార్మికులకు
హార్దిక శుభాకాంక్షలు

మా వద్ద అన్ని రకాల
పురుగుల మందులు,
ఎరువులు, విత్తనాలు
మొ॥నవి లభించును

వై. సందేశ్
ప్రొపైటర్

శ్రీ వెంకట సాయి ట్రేడర్స్
సీడ్స్, పెస్టిసైడ్స్ & ఫర్టిలైజర్
డోనెం. 3-6-162/31, కోడూర్ టవర్స్, గంజ్ రోడ్, ఆదిలాబాద్
Cell : 9908247179, 9603632223

---

రైతు సోదరులకు శుభాకాంక్షలు

మట్టితో మమేకమై ఆరుగాలం శ్రమించి,
హలాలు పట్టి పొలాలు
దున్ని నేల తల్లి కడుపులో
బంగారు పంటలు పండించే
రైతు సోదరులకు శుభాకాంక్షలు
రైతు రాజ్యాన్ని నిర్మిద్దాం....
రైతు ప్రగతిని స్వాగతిద్దాం...

రాథోడ్ వినోద్
ప్రొప్రయిటర్

శ్రీ రాంజి సీడ్స్ & ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్
సోనాల, మం॥ బోథ్, ఆదిలాబాద్ జిల్లా

---

రైతు సోదరులకు శుభాకాంక్షలు

మట్టితో మమేకమై ఆరుగాలం శ్రమించి,
హలాలు పట్టి పొలాలు
దున్ని నేల తల్లి కడుపులో
బంగారు పంటలు పండించే
రైతు సోదరులకు శుభాకాంక్షలు
రైతు రాజ్యాన్ని నిర్మిద్దాం....
రైతు ప్రగతిని స్వాగతిద్దాం...

ఆర్. విశ్వనాథం
ప్రొప్రయిటర్
సెల్ : 9440468952

సీడ్స్ & పెస్టిసైడ్స్ మర్చంట్ - బోథ్
మం॥ బోథ్, ఆదిలాబాద్ జిల్లా

---

రైతు సోదరులకు శుభాకాంక్షలు

మట్టితో మమేకమై ఆరుగాలం శ్రమించి,
హలాలు పట్టి పొలాలు, దున్ని నేల తల్లి కడుపులో
బంగారు పంటలు పండించే
రైతు సోదరులకు శుభాకాంక్షలు.

G. SRINIVAS
Proprietor

MAYUR SEEDS
Opp : Bank of Maharastra,
Gunj Road, ADILABAD - 504 001, Cell : 9440590902

---

రైతు సోదరులకు శుభాకాంక్షలు

మట్టితో మమేకమై ఆరుగాలం శ్రమించి,
హలాలు పట్టి పొలాలు
దున్ని నేల తల్లి కడుపులో
బంగారు పంటలు పండించే
రైతు సోదరులకు శుభాకాంక్షలు
రైతు రాజ్యాన్ని నిర్మిద్దాం....
రైతు ప్రగతిని స్వాగతిద్దాం...

ఎం. విఠల్
ప్రొప్రయిటర్
సెల్ : 8897702211

శ్రీ గణేష్ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్
గ్రా॥ సోనాల మం॥ బోథ్, ఆదిలాబాద్ జిల్లా.

# యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

**రైతు రాజు కావాలంటే పంట సాగులో వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించాలి. పంటకు కావాల్సిన విత్తనం ఎంపిక నుండి, ఎరువులు, పురుగుమందుల యాజమాన్య పద్ధతులు ఎలా ఉండాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. అధిక దిగుబడులు సాధించడానికి సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు ఎలా ఉండాలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త రాజేశ్వర్ నాయక్‌తో నవతెలంగాణ ముఖాముఖీ..**

నవతెలంగాణ-హాజీపూర్

పత్తి పంటలో బోరాన్ లోపం ఉన్నప్పుడు పూల స్వరూపం మారి, ఆకర్షక పత్రాలు చిన్నవై లోపలకు ముడుచుకుపోతాయి. ఈ లోపం బాగా ఎక్కువగా ఉన్నప్పుడు పూత మొగ్గ దశలో ఎండిపోతుంది. ఆలాగే చిన్న కాయలు రాలిపోవడంతో పాటు మొక్క గిడసబారి ప్రధాన కాండంపై పగుళ్లు ఏర్పడతాయి. అలాగే కాయ సరిగ్గా అభివృద్ధి చెందక ఆకారం కోల్పోతాయి, కాయ పెరిగే దశలో ఒక్కోసారి కాయపై నిలువుగా పగుళ్ళు ఏర్పడతాయి. సున్నం ఎక్కువగా ఉన్న నేలలో, వర్షాభావ పరిస్థితుల్లో అధిక వర్షాలు ఉన్నప్పుడు ఈ లోపం కనిపిస్తుంది. బోరాన్ లోప నివారణకు బోరాక్స్ 1-1.5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### వరి సాగులో మెలుకువలు

వరి సాగులో నారుమడి యాజమాన్యం చాలా కీలకం. మడి తయారు చేసుకోవడం, విత్తనశుద్ధి, తెగుళ్ల నివారణ జాగ్రత్తలు తీసుకుంటే నారు ఆరోగ్యంగా పెరుగుతుంది. నారు మడి పెంపకంపై రైతులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలి. వరి నారు మడి వేయాలనుకుంటే ముందుగా వేసవికాలంలోనే లోతు దుక్కులు చేసుకోవాలి. నారుమడిలో కలుపు నివారణకు నారుమడిలో బ్యూటాక్లోర్ లేదా ప్రెటిలాక్లోర్ సేఫనర్ 5 మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి విత్తిన 8-10 రోజులకు పిచికారి చేసుకోవాలి. బిస్పైరిబాక్ సోడియం అనే కలుపు మందును 0.5 మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి విత్తిన 10-12 రోజులకు పిచికారి చేసుకోవాలి. నారుమడిలో ఊద, ఒడిపిలి వంటి గడ్డిజాతి కలుపు ఉన్నట్లయితే విత్తిన 15-20 రోజులకు సైహలోఫాప్-పి-బ్యుటైల్ అనే కలుపు మందును 1.5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

దొడ్డు రకాలయితే ఎకరానికి 25కిలోలు, సన్న రకాలైతే 20 కిలోల విత్తనం సరిపోతుంది. మెట్ట నారుమళ్లకు కిలో విత్తనానికి 3గ్రాములు కార్బండిజమ్‌ను తడితో పట్టించి ఆరబెట్టి మడిలో చల్లుకోవాలి. దమ్ము చేసిన నారుమడులు అయితే లీటరు నీటికి 1గ్రా. కార్బండిజమ్ కలిపిన ద్రావణంలో 24 గంటలు విత్తనాలను నానబెట్టి ఆ తరువాత మండెకట్టి మొలకలను నారుమడిలో చల్లుకోవాలి. తక్కువ నిద్రావస్థ విత్తనాలకైతే లీటరు నీటికి 6.3మి.లీ, ఎక్కువ నిద్రావస్థ విత్తనాలకైతే 10మి.లీ గాఢ నత్రికామ్లం కలిపి, ఆ ద్రావణంలో 24 గంటలు నానబెట్టి కడిగి మండె కట్టాలి.



### వరిలో జింకు లోప నివారణ చర్యలు

వరిలో జింకు లోప నివారణకు లీటరు నీటికి 2గ్రా. జింకు సల్ఫేట్ కలిపి పిచికారి చేయాలి. మెట్ట నారుమడిలో ఇనుపధాతు లోపాన్ని గమనిస్తే మొక్క వయసును అనుసరించి అన్నభేది 0.5నుంచి 1గ్రా. నిమ్మ ఉప్పు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. నారు తీసే ఏడు రోజుల ముందు గుంట నారుమడి(2.5 సెంట్లకు) 400గ్రా. కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఇసుకతో కలిపి చల్లి పలుచగా నీరు ఉంచాలి.

### పత్తి సాగులో మెగ్నీషియంలోపం నివారణ చర్యలు

పత్తి పంటలో సాధారణం గా కనిపించే పోషక లోపం మెగ్నీషియం. ప్రత్తి లో మెగ్నీషియం లోపం విత్తిన 2 నెలల తరవాత కనిపించటం జరుగుతుంది. ముదురు ఆకులలో మెగ్నీషియం లోపం కనిపిస్తుంది. ముదురు ఆకుల అంచుల నుండి మధ్య భాగానికి పసుపు రంగుగా మారతాయి. ఆకుల ఈనెలు మాత్రమే ఆకుపచ్చగా ఉంటాయి. లోప తీవ్రత పెరిగినప్పుడు ఆకులు ఎర్రబారి, ఎండి రాలిపోతాయి. సాధారణంగా ఈ లోపం పొటాషియం ఎక్కువగా ఉన్న నెలలలో వస్తుంది. మెగ్నీషియం లోపం నివారణకు లీటరు నీటికి 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ 7-10 రోజుల వ్యవధిలో పైరు వేసిన 45-75 రోజుల తర్వాత 2 సార్లు పిచికారి చేయాలి.

### పత్తిలో సమగ్ర పోషక యాజమాన్యం పద్ధతులు

పత్తి సాగు చేయు భూములలో ప్రతీ సంవత్సరం ఎకరాకు 4 టన్నుల బాగా మాగిన పశువుల ఎరువు లేదా ఇతర సేంద్రియ ఎరువును దుక్కిలో చల్లి కలియదున్నాలి. సాధారణ, సూటి రకాలకు ఎకరాకు 36 కిలోల నత్రజని, 18 కిలోల భాస్వరం, 18 కిలోల పొటాష్ నిచ్చే ఎరువులను వేయాలి. హైబ్రిడ్ రకాలకు ఎకరాకు 48 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం 24 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులను వేయాలి. సిఫారసు చేసిన భాస్వరం మొత్తాన్ని, సింగిల్ సూపర్ ఫాస్పేటు రూపంలో (రకాలకు 100 కిలోలు, హైబ్రిడ్లకు 150 కిలోలు) ఎకరానికి విత్తేముందు ఆఖరి దుక్కిలో వేసి కలియదున్నాలి లేదా విత్తిన 15 రోజుల లోపు కూడా వేసుకోవచ్చు.

**విత్తన ఎంపికలో జాగ్రతలు**

- **ముఖ్యంగా విత్తన ఎంపిక అనేది ఆ ప్రాంతాలకు అనుకూలమైన వంగడాలను ఎంచుకోవాలి.**
- **ఎంచుకునేటప్పుడు కూడ పురుగులు, తెగుళ్లను తట్టుకునే రకాలను ఎంచుకోవాలి.**
- **మేలైన అధిక దిగబడినిచ్చే రకాలను ఎంచుకోవాలి.**
- **నారుమడి మునగకుండా కొంచెం ఎత్తుగా ఉండేలా తయారు చూసుకోవాలి.**

### జీవ ఎరువుల వినియోగం

సజీవ ఎరువులైన నీలి ఆకు పచ్చ నాచు, అజోల్ల, అజోస్పైరిల్లం, ఫోస్ఫో బాక్టీరియా మొదలగు జీవన ఎరువులను వాడి నత్రజని, భాస్వర మొతాదులను 10-20 శాతం తగ్గించవచ్చు. నీలి ఆకు పచ్చ శైవలాల నాచు వీటిని వరి పొలంలో వేస్తే ఎకరాకు 10 కిలోల నత్రజని పైరుకు అందుతుంది. నాచుకు పొడి చేసి వరి నాట్లు వేసిన 7-10 రోజుల మధ్య మడిలో పలుచగా నీరు నిలువ గట్టి ఎకరాకు నాలుగు కిలోల నాచు పొడిని ఇసుకతో కలిపి మడి అంటా సమానంగా పడేటట్లు చల్లాలి.

### సేంద్రీయ ఎరువుల నియోగం

పత్తిలో మొదటగా పశువుల ఎరువు గాని, కోళ్ళ పెంట గాని, గొర్రెల పెంట గాని వేయాలి. ఆఖరి దుక్కిలో పశువుల ఎరువు వేసుకున్నట్లైతే ఎకరాకు 4 టన్నులు వేసుకోవాలి. ఒకవేళ వర్మి కంపోస్ట్ వెసుకున్నట్లైతే ఆఖరి దుక్కిలో ఎకరాకు 2 టన్నులు వేసుకోవాలి. ఏక పంటగా ప్రత్తి వేయటం వలన చీడపీడల ఉధృతి పెరుగుతుంది. పంట మార్పిడి చేయటం ద్వారా ఈ చీడపీడల ఉధృతిని తగ్గించవచ్చు. ఒకవేళ పంట మార్పిడి చేయని పరిస్థితులు ఉన్నట్లైతే ఆఖరి దుక్కిలో ఒక ఎకరాకు 4 కేజీల వేప పిండిని చల్లినట్లైతే కొంత వరకు ప్రత్తిని చీడపీడల నుండి రక్షించవచ్చు.

# సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

నవతెలంగాణ-కోటపల్లి

రైతులు పండించే పంటలకు రసాయన ఎరువులకు బదులు సేంద్రీయ ఎరువులు వాడకంతో అధిక దిగుబడులు సాధించగలరని మండల వ్యవసాయ అధికారి మహేందర్ అన్నారు. నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, మెళుకువలను వివరించారు. పత్తి పంటలో రైతులు అధిక దిగుబడి సాధించాలని రసాయన ఎరువులు అధికంగా వాడుతున్నారు. దీంతో పర్యావరణం దెబ్బ తినడమే కాకుండా పెట్టుబడులు అధికమై రైతులు నష్టాన్ని చవిచూస్తున్నారు. తెల్ల బంగారంగా పిలిచే పత్తి పంటను మండలంలో అధికంగా సాగు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం దిగుబడి తగ్గుతున్న ఎరువుల వాడకం మాత్రం తగ్గడం లేదు. ఎరువులు అధికంగా వాడడం వల్ల మొక్కకి కావలసినంత మాత్రమే పోషకాలు తీసుకొని మిగతా ఎరువులు వృధాగా భూమిలో కలిసిపోయి భూసారాన్ని నాశనం చేస్తాయి. అంతేకాకుండా భూమి స్వభావాన్ని కోల్పోతుందని తెలిపారు. పత్తి పంట విత్తనం వేయడానికి జూన్ 15 నుండి జూలై 15 లోపు వేసినట్లు అయితే అధిక దిగుబడి వస్తుంది. జూన్ 15 తరువాత వేసినట్లియాతే దిగుబడి సరిగ్గా రాదన్నారు. పత్తి పంటలు అధిక వర్షాలు పడితే పంట ఎండిపోయే అవకాశం ఉంటుందన్నారు. ఎండుతున్న పంటను గమనించిన చోట కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములకు లీటర్(లేదా) కార్బండాజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి 5-7 రోజుల వ్యవధిలో రెండుసార్లు మొక్కల అడుగుభాగం తడిచేటట్లు పిచికారి చేయాలని వివరించారు.పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన పాలిఫీడ్ (19:19:19)లేదా.. మాల్టీ-కే లేదా.. యూరియా 10 గ్రాములు లీటరు నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పోషకాలను పంటపై పిచికారి చేయాలి.



### భూమిలో తేమ ఉన్నప్పడే కలుపు నివారించాలి

విత్తిన 25-30 రోజులలో వచ్చే గడ్డి జాతి, వెడల్పాకు కలుపు మొక్కలను నివారించడానికి పైరిథాయోబ్యాక్ సోడియం 1.25 మి.లీ. క్విజలోఫాఫ్ ఈథైల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పంటను చీడపీడల బారీ నుండి కాపాడుకునేందుకు కార్బండాజిమ్ 1గ్రాము లేదా ప్రోపికోనాజోల్ 1 మి.లీ వేపనూనె (1500 పీపీఎం) 5మి.లీ లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ లేదా ఏసీపేట్ ఏ 1.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారి చేయాలి అన్నారు.

### మిరప సాగు విధానం

మిరపలో నారుమడులు నీటి ఆధారానికి దగ్గరగా ఉండేలా ఎంపికచేసుకోవాలి. ఎంపిక చేసుకున్న నేలను 4 నుండి 5 సార్లు ఎకరాకు పది టన్నుల పశువుల ఎరువు వేసి కలియదున్నాలి. నారుమడి ఒక మీటరు వెడల్పు, 40 మీటర్ల పొడవు, 15 సెంటీమీటర్ల ఎత్తుతోపాటు చుట్టూ 30 సెంటీమీటర్ల వెడల్పు గల కాలువ ఉండేలా చూసుకోవాలి. ఒక సెంటు నారుమడిలో 650 గ్రాముల విత్తనాన్ని చల్లితే ఒక ఎకరాకు సరిపడా నారు లభిస్తుంది. నారుమడిలో కాలువలు అవసరాన్ని బట్టి నీరు అందించుటకు బాటలుగాను, కలుపు తీసి వేయుటకు సస్యరక్షణ చర్యలు చేపట్టుటకు వినియోగ పడతాయి.

### సాధారణ పద్ధతిలో నష్టాలు

మొక్కకు తగినంత నీరు అందక పెరుగుదలలో అసమానతలు ఉంటాయి. అధిక మోతాదులో విత్తనం నారుగా పోయాల్సి ఉంటుంది. దీని వల్ల ఖర్చు అధికమవుతుంది. అధిక సాంద్రతలో మొక్కలు ఉండటం వల్ల నారు దశలో ఆశించే నారు కుళ్ల తెగులు సోకి నారు పాడైపోతుంది. నారు పీకేటప్పుడు వేళ్ల తెగిపోవడం గాని తునిగి పోవడం గాని జరుగుతుంది. కాబట్టి మిరప సాగులో దీన్ని అధిగమించి అధిక ఉత్పాదకతను, దిగుబడిని సాధించాలంటే నారుమడి పెంపకంలో అధునాతన పద్ధతులను పాటించాల్సి ఉంటుంది. ఆధునిక పద్ధతిలో పెంచినన నాణ్యమైన నారు నాటితే మొక్క త్వరగా ప్రధాన పొలంలో నిలదొక్కుకొని శాఖీయంగా బాగా పెరిగి అధిక దిగుబడిని ఇవ్వటానికి ఆస్కారం ఉంటుంది.

## బీజేపీ నాయకుల టిఫిన్ బైటాక్

**కాగజ్‌నగర్ :** బీజేపీ రాష్ట్ర నాయకత్వ ఆదేశాల మేరకు ఆదివారం కాగజ్‌నగర్‌లో టిఫిన్ బైటాక్ (సద్ది అన్నం) కార్యక్రమం నిర్వహించారు. స్థానిక త్రిశూల్‌పహాడ్‌పై ఉదయం 11 గంటలకు పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు తమ ఇంటి నుండి తెచ్చుకున్న ఆహారాన్ని భుజించారు.

# గోదాంల నిర్మాణం అయ్యేనా..?

**రైతులు పండించే ప్రతి గింజకు గిట్టుబాటు ధర వచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని చెబుతున్న నేపథ్యంలో వ్యవసాయ ఉత్పత్తులకు ధర వచ్చే వరకు నిలువ చేసుకునెందుకు వీలుగా గిడ్డంగుల నిర్మాణానికి రెండున్నరేళ్ల క్రితం ప్రభుత్వం చర్యలు మొదలు పెట్టింది. దీనిలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువ సామర్థ్యంగల గోదాం కంప్లెక్స్‌ను నిర్మించేందుకు అనువైన స్థలాలను జిల్లా యంత్రాంగం గుర్తించింది. వీటి నిర్మాణంతో ప్రస్తుత పరిస్థితుల్లో రైస్ మిల్లులో ధాన్యం నిలువకు స్థలాలు కరువయ్యాయి. నెలల తరబడి రైతుల ధాన్యం కల్లాలోనే వానకు తడిసి ఎండకు ఎండుతున్న తీరు మళ్ళీ పునరావృతం కాకపోతే స్థానికులకు ఉపాధి దొరికే ఆవకాశం ఉంటుంది. రైతులు వరి బదులు ఇతర పంటలు సాగు చేస్తే వాటిని నిలువ చేసుకునేందుకు గోదాంల అవసరమూ ఎంతైనా ఉంది. ప్రభుత్వం గోదాంల నిర్మాణంపై తాత్సారం చేస్తున్న నేపథ్యంలో వీటి నిర్మాణం జరిగేనా అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతోంది.**

- అనువైన స్థలాలు ఎంపిక చేసిన అధికారులు
- జిల్లా కేంద్రంలోని 8 గోదాములు మెడికల్ కాలేజీకి అప్పగింత
- ధాన్యం నిలువ చేసేందుకు మరో లక్ష మెట్రిక్ సామర్థ్యంతో నిర్మాణం చేయాలి



నవతెలంగాణ-హాజీపూర్

రాష్ట్రంతో పాటు జిల్లాలోనూ ప్రతి ఏడాది సాగు విస్తీర్ణం పెరుగుతూనే ఉంది. వ్యవసాయ ఉత్పత్తులు ధాన్యం దిగుబడి పెరుగుతోంది. వీటిని నిలువచేయడానికి ప్రస్తుతం జిల్లాలో ఉన్న గిడ్డంగుల సామర్థ్యం సరిపోవడం లేదు. ప్రస్తుత సాగు విధానంతో అన్ని రకాల పంటలు పండించనున్న నేపథ్యంలో వాటి నిలువకు గోదాంలు అవసరమని భావించిన ప్రభుత్వం గిడ్డంగుల నిర్మాణానికి పూనుకుంది. దీని కోసం కలెక్టర్‌తో పాటు జిల్లా యంత్రాంగం స్థలాల గుర్తింపుకు అన్వేషణ ప్రారంబించారు. గత రెండున్నరేళ్ల క్రితమే స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేశారు. కానీ ఇప్పటికీ వాటి నిర్మాణంపై ప్రభుత్వం ఊసెత్తడం లేదు. జిల్లాలో ఎక్కువ మొత్తంలో వరి ధాన్యం, కందుల, మొక్క జొన్నతో పాటు ఉద్యానవన పంటలు సాగవుతుంటాయి. వీటిని స్టోరేజ్ చేసేందుకు సరైన గోదాములు అందుబాటులో లేవు. ఈ నేపథ్యంలో జిల్లాలో కొత్తగా సుమారు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువ, ఉద్యానవన పంటల నిలువ కోసం గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టే చేపట్టి ప్రస్తుతం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపనలు ఉన్నాయి.

### నియోజకవర్గానికో గోదాం కంప్లెక్స్

జిల్లాలో ప్రస్తుతం 5 మార్కెట్ కమిటీల్లో చిన్న గోదాముల 22 వరకు ఉండగా కోటపల్లి, చెన్నూరు, జన్నారం, బెల్లంపల్లి, లింగపూర్, కాసిపెట్, వేమనపల్లిలో మొత్తంగా ఎనిమిది గోదాములు నాబార్డ్ నిధులతో నిర్మించి 60వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువ సామర్థ్యము ఉండేది. కానీ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో 11ఎకరాల విస్తీర్ణంలో 8 గోదాములు ఉండగా వాటినీ ఇటీవల మెడికల్ కాలేజి నిర్మాణం కోసం కేటాయించడంతో రైతులకు ఉపయోగపడకుండా పోయాయి. జిల్లాలో ధాన్యం దిగుబడి పెరుగుతుండడం మళ్ళీ ప్రభుత్వం ఇపుడు వారికి ప్రత్యామ్నాయం సాగు విధానం అమలు చేస్తుంటుండడంతో దానికి తగ్గట్టు ధాన్యం నిలువ సామర్థ్యం కోసం గిడ్డంగుల నిర్మాణం కోసం ప్రతి నియోజకవర్గంలో సుమారు 30వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యము గల గోదాం కంప్లెక్స్‌ల నిర్మాణం చేపడుతామని చెప్పింది. సుమారు 20ఎకరాల స్థలంలో ఒక్కోటి 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువ సామర్థ్యం ఉండేలా 6 నుండి 8 గోదాములను కలిపి ఒక కంప్లెక్స్ లాగా నిర్మించి వాహనాల పార్కింగ్, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు స్థలాల సేకరణకు అధికారులు ప్రణాళికలు రూపొందిచారు. దీనికి గాను బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి, చెన్నూరు నియోజకవర్గంలోని క్యాతనపల్లి, మంచిర్యాలలోని గుడిపేట్‌లో నిర్మించేందుకు స్థలాల సేకరణ పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్ స్వయంగా మూడు నియోజకవర్గాల్లో స్థల సేకరణను పరిశీలించారు. రెవిన్యూ సర్వేయర్లు పూర్తి సమాచారం అందియ్యాలని ఆదేసించడంతో వారు గుర్తించిన స్థలాల్లో మోకాపైకి వెళ్లి మ్యాప్‌తో పాటు వివరాలు జిల్లా కలెక్టర్‌కు పంపారు.

### ఉపాధికి అవకాశం..

నియోజకవర్గానికో గోదాము కంప్లెక్స్ నిర్మాణం చేపడితే మరో రెండేళ్లలోపు ఇవి అందుబాటులోకి రానున్నట్లు ప్రభుత్వ యంత్రాంగం పేర్కొంటోంది. ఒక వేళ వీటి నిర్మాణం పూర్తయితే స్థానికంగా సుమారు ఒక్కో గోదాం కంప్లెక్స్‌లో 300 మంది వరకు ఉపాధి లభించనుంది. ముఖ్యంగా మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని ఎల్లంపల్లి నిర్వాసితులకు గుడిపేట్‌లో గోదాం నిర్మించనుండగా ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం త్యాగం చేసిన గ్రామాలలోని సుమారు 300మందికి ఉపాధి దొరకనుంది. అసలే ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోయి దినసరి కూలీలుగా మారిన నిర్వాసితులకు గోదాంల నిర్మాణం అయితే ఇప్పటికైనా మాకు ఉపాధి దొరుకనుందనే ఆశతో ఎదురుచూస్తున్నారు.

# ఖరీఫ్ సాగుకు సర్వం సిద్ధం

**రైతులు ఇప్పటికే ఖరీఫ్ సాగు మొదలు పెట్టారు. పత్తి, పప్పు దినుసుల విత్తనాలు వేశారు. ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో కలుపుకు వచ్చాయి. వరి నారుమళ్లు సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సిద్ధం చేశామని ఏరువాక ప్రత్యేక సంచిక కోసం నవతెలంగాణతో జిల్లా వ్యవసాధికారి కల్పన ముఖాముఖి..**



నవతెలంగాణ-హాజీపూర్

జిల్లా వ్యాప్తంగా ఈ వానాకాలం సీజన్‌లో పత్తిసాగు పెరిగే అవకాశం వుంది. జిల్లా మొత్తం గా 3.73 లక్షల ఎకరాల్లో సాగు ప్రణాళిక సిద్ధం చేశాము. ఇందులో 2 లక్షల ఎకరాల్లో పత్తి,1.6 లక్షల ఎకరాల్లో వరి, మరో 13వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగు అంచనా వేశాము. ఇందులో ఇప్పటికే 1.28 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఆగస్టు చివరి వరకు అంచనా మేరకు పంటలు సాగయ్యే అవకాశం ఉంది.

### వరి విత్తనాలు అందుబాటులో ఉంచాం

31,892 క్వింటాళ్ల వరి.. 3,59,220 ప్యాకెట్ల పత్తి విత్తనాలు ఖరీఫ్ సాగును దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా వ్యవసాయ శాఖ వరి, పత్తి విత్తనాలను సిద్ధం చేసింది. 3,59,220 ప్యాకెట్ల పత్తి, 31,892 క్వింటాళ్ల వరి ధాన్యం విత్తనాలు అవసరముంటుందని అధికారులు అంచనా వేసి అందుబాటులో ఉంచారు. వీటితోపాటు జీలుగ 6,255 క్వింటాళ్ళు, జనుములు 2,647, సోయా 37.5, కందులు 243.5, పెసర 127.4, మినుములు 24.4 క్వింటాళ్లు అవసరముంటుందని ముందుగానే తెప్పించాము. రైతులకు అందుబా టులో ఉంచాలనే లక్ష్యంతో సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు, విత్తనాలు నిల్వలు ఆయా ప్రాంతాలకు తరలించాము.

### 1,05, 132 మెట్రిక్ టన్నుల ఎరువులు


ఈ ఏడాది వానకాలం సాగుకు అనుకూలంగా 1,05,132 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరముంటాయని ప్రతిపాదనలు రూపొందించాము. యూరియా 49,450 మెట్రిక్ టన్నులు, డీఏపీ 19,200, ఎంవోపీ 12,940, కాంప్లెక్స్ 18 వేలు, జింక్ సల్ఫేట్ 1,352, ఎస్ఎస్పీ 4,190 మెట్రిక్ టన్నులు. అవసరముంటుందని ప్రభుత్వానికి నివేదిక అందజేశాము. ఇప్పటికే యూరియా 21,500 మెట్రిక్ టన్నులు, డీఏపీ 4,200, కాంప్లెక్స్ 13,149, ఎంవోపీ 1,540 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయి. మిగతావి వ్యవసాయ శాఖ అవసరాన్ని అనుగునంగా విడుతలవారీగా అందుబాటులో ఉంచుతాము.

### రైతు బంధు రూ .115 కోట్లు పంపిణీ

జిల్లాలో 1.52లక్షల మంది రైతులకు రూ.170.57 కోట్లూ రైతు బంధు పంపిణీ చేయాల్సి వుంది. ఇప్పటి వరకు 1.35లక్షల మంది రైతులకు రూ115.58 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. ఒక లక్ష 14వేల మంది రైతులు రైతు భీమాకు అర్హులు కాగా గత ఏడాది 255 మంది చని పోగా రూ.12.75కోట్లు వారి కుటుంబ సభ్యుల ఖాతాల్లో జమయ్యాయి.

# రైతుల పంట దిగుబడికి అవసరమైన చర్యలు

- మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మనిషి జీవించడానికి ఆహారం చాలా ముఖ్యమైనది. అటువంటి ఆహారాన్ని ఉత్పత్తి చేస్తూ మనిషి మనుగడకు ఇతోదికంగా తోడ్పడుతున్న రైతులు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అవగాహన లేమితో ఇబ్బంది పడుతున్నారు. ఎన్నో కష్టాలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటూ రైతులకు అవసరమైన సలహాలు అందిస్తూ వారి పంట దిగుబడికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్న ఆసిఫాబాద్ మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ ఖరీఫ్ సందర్భంగా నవ తెలంగాణతో ముచ్చటించారు. మండలంలో రైతులకు ప్రస్తుతానికి కావాల్సిన ఎరువులను ఇప్పటికే పంపిణీ చేసామన్నారు. భవిష్యత్తులో కావలసిన ఎరువులు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. విత్తనాల సమయంలో నకిలీ విత్తనాలు రైతులు కొని నష్టపోకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం వర్షభావం ఉన్న నేపథ్యంలో రైతుల పంటలకు సంబంధించి అవసరమైన సలహాలు ఇస్తున్నట్లు వివరించారు. చిరుధాన్యాల పంటల ఉత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఆ దిశగా రైతులను సిద్ధం చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు రైతు బీమా లాంటి వాటిపై కూడా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. మండలంలోని రైతులకు అన్ని విధాల అండగా ఉంటామని రైతులు ఏ సమయంలోనైనా తనను సంప్రదించవచ్చని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ముగిసిన తాళసప్తమి వేడుకలు



**నవతెలంగాణ-కుభీర్**

గత వారం రోజుల నుంచి శ్రీరాజరాజేశ్వర మందిరంలో కొనసాగుతున్న తాళసప్తమి వేడుకలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యంలో రాజరాజేశ్వరునికి ముందుగా ఆలయ పూజారి దత్తాత్రి మహరాజ్‌చే ప్రత్యేక పూజలు చేసి ఆలయంలో శ్రీకృష్ణుడికి ఉయ్యాల వేసి నామకరణం చేశారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు వి మోహన్ స్థానిక సర్పంచు పుష్పాలత రాజేశ్వర్ మాట్లాడుతూ పురాతన కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న ఆచారాన్ని ఇప్పటికి కొనసాగిస్తున్నామని అన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమం గత వారం రోజుల నుంచి ప్రతి రోజు వారిగా ఆర్య వైశ్యులు అక్కడ పూజలు చేసి నిత్యా అన్నదాన కార్యక్రమం చేపట్టి, చివరి రోజున గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో చుట్టూ ప్రక్కల ప్రజలు హాజరై పూజలు నిర్వహించారు. దీంతో అక్కడికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మోహన్ బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, మాజీ సర్పంచ్‌లు రాజన్న, మల్లన్న, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు శేరి సురేష్, చిమ్మన్ పోశెట్టిబాబు, సంతోష్, మాజీ ఎంపీటీసీ కనోబ గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల భిక్షాటన

**నవతెలంగాణ-కడెం**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని మండల పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు మహేష్ అన్నారు. ఆదివారం మధ్యాహ్నం మండల కేంద్రంలో మండల పంచాయతీ కార్మికులు ర్యాలీగా దుకాణాల వద్దకు వెళ్లి వినూత్న రీతిలో భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని, గత 11 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# అందుబాటులో ఎరువులు

- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య



**నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి**

ప్రస్తుతం వర్షాలు సరిపడా కురుస్తున్నందున పంటలు సమృద్ధిగా ఎదుగుతున్నాయి. ఈ సమయంలో పత్తిలో యూరియా వేయడం, డౌర, కలుపుతీయడం వంటి చర్యలు చేపట్టాలి. రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయి. రైతులు పంటలకు పురుగు మందుల వినియోగించే విషయమై సంబంధిత వ్యవసాయశాఖ అధికారుల సూచనలు తీసుకోవాలి. రైతుల ఖాతాల్లో ఇప్పటికే చాలా మందికి రైతుబంధు డబ్బులు జమ అయ్యాయి. మిగితా వారికి కూడా త్వరలోనే వస్తాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి పుల్లయ్య అన్నారు. ఖరీఫ్ పంట కాలంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నవతెలంగాణతో మాట్లాడారు.

**ఎరువులు అందుబాటులో**

జిల్లాలో 5.50లక్షల ఎకరాల్లో పత్తి, ఇతర పంటలు సాగవుతున్నాయి. ప్రస్తుతం సరిపడా వర్షాలు కురుస్తున్నందున పంటలు సమృద్ధిగా ఎదిగేందుకు అవకాశం ఉంది. డౌరలు కొట్టడంతో పాటు యూరియా పట్టించాలి. ముఖ్యంగా జిల్లాకు 90వేల మె.టన్నుల ఎరువులు అవసరం ఉండగా ఇప్పటికే 80వేల మె.టన్నులు అందుబాటులో ఉన్నాయి. రైతు వేదికల ద్వారా కర్షకులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తున్నాం. రైతుబంధు డబ్బులు జిల్లాలో రూ.161కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. 1.50లక్షల మంది రైతులకు గాను 1.23లక్షల మందికి వచ్చాయి. మిగితా వారికి కూడా త్వరలోనే అందుతాయి. ఇటీవల పోడు పట్టాలు పొందిన రైతుల వివరాలను ప్రభుత్వానికి పంపించాం. వీరికి కూడా త్వరలోనే రైతుబంధు డబ్బులు జమ అవుతాయి. రైతులు పురుగు మందులు పిచికారి చేసే సమయంలో ఏదీ ఎంత మోతాదు వినియోగించాలో వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలి. రైతులకు వ్యవసాయశాఖ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు.

# రైతులకు ఇబ్బంది కాకుండా అన్ని చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

భారతదేశం ఎక్కువగా వ్యవసాయ ఆధారిత దేశం పేరుంది. రైతు పండిస్తేనే సాధారణ వ్యక్తికి ఆహారం లభిస్తుందనేది అందరికి తెలిసిన విషయమే. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమానికి లేక పథకాలు ప్రవేశపెట్టింది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతన్న పొలం పనుల్లో బిజీగా గడుపుతున్నాడు. రైతులకు అవగాహన కల్పించడంతో పాటు కాలానుగుణంగా వారు వేసే పంటలపై అవగాహన కల్పించడంలో వ్యవసాయ అధికారుల పాత్ర ఎంతో గొప్పదని చెప్పవచ్చు. అటువంటి పాత్రను పోషిస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తామని చెబుతూ వారి ఆర్థిక అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని చెప్తున్న జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు నవతెలంగాణతో మాట్లాడారు. జిల్లాలో 124000 మంది రైతుబంధు లబ్ధిదారులు ఉన్నారని ప్రస్తుతం పట్టాల పంపిణీతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. గత బుధవారం వరకు ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులు ఖాతాలలో 98,000 మంది లబ్ధిదారులకు రైతుబంధు జమ చేసినట్లు వివరించారు. రైతు బీమా ద్వారా 394 మందికి బీమా మొత్తాన్ని అందజేయాల్సి ఉండగా ఇప్పటివరకు 334 మందికి



అందజేశామని మిగతా వారికి కూడా త్వరలోనే అందజేస్తామన్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పత్తి 345,000 ఎకరాలు, వరి 55000 ఎకరాల్లో పంట పండిస్తున్నారని తెలిపారు. దీనికి డీఏపీ 2700 మెట్రిక్ టన్నులు, యూరియా 32 వేల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 5 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచామని ఇప్పటికే రైతులు కొంతవరకు తీసుకువెళ్లారని తెలిపారు. ఇంకా పత్తి గింజల ప్యాకెట్లు 125000 అందుబాటులో ఉన్నాయని, 7900 కందుల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 172 క్వింటాళ్ల కందులు, 34.2 క్వింటాళ్ల సోయాబీన్ 100 శాతం రాయితీతో పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన గింజల ద్వారా పంట రాకుంటే జిల్లాలో రెండు లీగల్ అడ్వైజర్ కౌన్సిల్ ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసిఫాబాద్ తో పాటు సిర్పూర్(టి) రైతు వేదికల్లో ఈ ఫిర్యాదు కేంద్రాలు ఉంటాయని వీటి ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విత్తనాలతో పాటు ఎరువులు కూడా అందుబాటులో ఉంచామన్నారు. ఎవరైనా ఇబ్బంది పడితే నేరుగా తన దృష్టికి సమస్య తీసుకువస్తే వెంటనే పరిష్కారం కోసం కషి చేస్తానని తెలిపారు. సీజన్‌కు సంబంధించి రైతులకు శుభాకాంక్షలు తెలిపి పంట బాగా పండాలని ఆకాంక్షించారు.

# మునగసాగుకు డిమాండ్

- వంటల్లో ప్రత్యేక స్థానం
- మార్కెట్‌లో అధిక డిమాండ్

నవతెలంగాణ-ఆదిలాబాద్



దక్షిణ భారత దేశంలో పేరుపొందిన బహు వార్షిక కూరగాయల్లో మునగ ఒకటి. పెరటి తోటల్లో పెంచబడే ఈ పంట ప్రస్తుతం వాణిజ్య పంటగా ఎదుగుతుంది. ప్రస్తుతం మార్కెట్లో అధిక డిమాండ్ కలిగిన కూరగాయ పంటలలో మునగది ప్రత్యేక స్థానం. మునగ సాగు చేపడితే మంచి లాభాలు గడించి వచ్చునని ఉద్యాన అధికారి రోహిత్ తెలిపారు.

20 డిగ్రీల నుండి 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతాలు ఈ పంటకు అనుకూలం. 40 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటే పూత రాలిపోతుంది. మంచు, అధికచలిని ఈ పంట తట్టుకోలేదు.

**నేలలు.. విత్తే సమయం**

మునగ పంటకు అన్ని రకాల నేలలూ అనుకూలం. అధిక సేంద్రియ పదార్థాలతో కూడిన ఇసుక నేలలు శ్రేష్ఠం. నేల ఉదజని సూచిక 6.0–7.5 మధ్య ఉంటే మంచిది. మునగ ఎప్పుడు నాటినా వేసవిలో పూత వస్తుంది. కాబట్టి ఆగస్టు, సెప్టెంబర్‌లో గింజలను పాలిథిన్ సంచుల్లో గానీ, నేరుగా పొలంలో గాని విత్తుకోవాలి. ఇందులో దేశవాలీ రకాలు ఎక్కువగా సాగులో ఉన్నాయి. ప్రస్తుతం మన రాష్ట్రంలో జాఫ్నా, పీకేఎమ్–1 రకాలు ఎక్కువగా సాగుబడిలో ఉన్నాయి.

పీకేఎమ్.. మునగ మొక్క వార్షిక రకం. 4 నుండి 6 మీటర్ల ఎత్తు వరకు పెరిగి, విత్తిన 160 రోజుల నుండి 170 రోజులలో పూతకు వస్తుంది. కాయ పొడవు 65 నుండి 70 సెంటీమీటర్లు, కాయ బరువు 150 గ్రాములుగా ఉంటుంది. ఒక మొక్కకు 33 కిలోలు లేదా 200 నుండి 225 కాయలు కాస్తాయి.

**జాఫ్నా రకం మొక్క..**

బహువార్షిక రకం. కాయ పొడవు 60 నుండి 90 సెంటీమీటర్ల మెత్తని గుజ్జు కలిగి రుచికరంగా ఉంటుంది. రెండో సంవత్సరం కాపుకు వస్తుంది. దిగుబడి మొదటి రెండు సంవత్సరాలు సంవత్సరానికి 80 నుండి 90 కాయలు, నాలుగవ సంవత్సరం నుండి 500 నుంచి 600 కాయలు ఒక చెట్టుకు వస్తాయి.

## ప్రశ్నించిన రైతుపై బీఆర్ఎస్ నాయకుల దాడి

నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని కాసిపేట గ్రామంలోనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాల కోత విధింపు పై ప్రశ్నించాడని జంగిలి ముత్తయ్య అనే రైతుపై భరాసా నాయకుడు గ్రామ వార్డు సభ్యుడు కోడి రాజేష్ దాడి చేశాడు. వివరాల్లోకి వెళితే.. ఆదివారం కాసిపేట గ్రామంలో మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు తనయుడు నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నడిపల్లి విజిత్ రావు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ పాదయాత్ర చేస్తున్నారు. ఇదే క్రమంలో రైతు ముత్తయ్య తనకు కేవలం 40 బస్తాలు ధాన్యం పండితే అందులో 6 బస్తాల ధాన్యం బస్తాల కోత విధింపుపై ఎమ్మెల్యే తనయుడు విజిత్ రావు దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. ఎందుకు కోత విధించారు తనకు న్యాయం చేయాలని ప్రశ్నించాడు. దీంతో అక్కడే ఉన్న రాజేష్ ఆగ్రహించి అతనిపై దాడికి పాల్పడ్డాడు. దీంతో గాయపడ్డ రైతు ముత్తయ్యను వెంటనే లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయంపై ముత్తయ్య భార్య భాగ్యలక్ష్మి దండేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

నవతెలంగాణ



# ఖానాపూర్‌లో కిలో చికెన్ ధర రూ.99

- చికెన్ సెంటర్‌ల ముందు బారులు తీరిన జనం



నవతెలంగాణ-ఖానాపూర్

నిత్యావసర వస్తువులు రోజురోజుకు పెరగడం టమాటాలు సైతం రూ.120 నుంచి 150 వరకు ఖానాపూర్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. కాగా కొందరు చికెన్ సెంటర్ వ్యాపారులు ఒక్కసారిగా కేజీ చికెన్ ధర రూ.99లకు అమ్ముతున్నట్లు బ్యానర్లు ఏర్పాటు చేయడంతో ఒక్కసారిగా జనం చికెన్ సెంటర్‌ల వైపు పరుగులు తీశారు. పెద్ద సంఖ్యలో చికెన్ కొనుగోలు చేయడానికి చికెన్ సెంటర్‌ల ముందు బారులు తీరారు. ఖానాపూర్ మండల కేంద్రంలోని విద్యానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌ఆర్ చికెన్ సెంటర్‌లో రూ.99లకు కిలో చికెన్ అని బ్యానర్ ఏర్పాటు చేసి విక్రయించారు. దీంతో ఖానాపూర్ చికెన్ సెంటర్‌లన్ని ఒక్కసారిగా గిరాకీ లేక విలవిలపోయాయి. చేసేదేమీ లేక పక్కనే ఉన్న శ్రీ దుర్గా చికెన్ సెంటర్ యజమాని బాలేకర్ రాహుల్ బాలేకర్ సాయికుమార్‌లు సైతం రూ.99 కిలో చికెన్ అని బోర్డు ఏర్పాటు చేయడంతో జనం ఆ చికెన్ సెంటర్‌ల వద్ద పెద్ద సంఖ్యలో వాహనాలను నిలిచాయి. ఈ అవకాశం ఒక్క రోజు మాత్రమే ఉంటుందని ఆదివారం రోజు కావడంతో విక్రయిస్తున్నట్లు స్థానిక ప్రజలు తెలిపారు.



## శ్మశానవాటిక నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ- నిర్మల్

జిల్లా కేంద్రంలోని శివాజిచౌక్ మంచిర్యాల చౌరస్తాలోని శ్మశానవాటిక పనులను ను ఆదివారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో ఎంతో ప్రతిష్టాత్మకంగా, అధునాతన హంగులతో నిర్మాణం చేస్తున్నామన్నారు. నిర్మాణపు పనులు కొనసాగుతాయని అన్నారు. చైర్మన్ వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, కౌన్సిలర్లు రామగోని తులసి, నర్సాగౌడ్, అబ్దుల్ మతిన్, సిబ్బంది ఉన్నారు.



## పాముకాటుతో మహిళ మృతి

నవతెలంగాణ - చింతలమానేపల్లి



మండలం కేంద్రంలో లోడెల్లి లలిత(53) పాముకాటుతో ఆదివారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం వేకు జామున సుమారు నాలుగు గంటల ప్రాంతంలో బాత్రూంకు బయటకు వచ్చి పడుకుంది. ఉదయం లేచి చూసేసరికి, మత్తుగా ఉందని, చేతికి గాయం కనబడేసరికి కౌటాల ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం సిర్పూర్ సామాజిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త మధుకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ తెలిపారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని ఝరిగ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సవారి బంగ్లాకు భూమిపూజ చేశారు. అనంతరం సమీపంలోని పూనగూడ గ్రామంలో నిర్మించిన సవారి బంగ్లాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. రోడ్లు,తాగునీరు, విద్యుత్తు తదితర మౌళిక వసతులు సమకూరాయని తెలిపారు. కొండలపై ఉన్న గ్రామాలకు సైతం రోడ్లు నిర్మించి మిషన్ భగీరథ ద్వారా నీళ్లు అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కొత్త వేషాలు వేసుకొని ప్రజల ముందుకు ఓట్ల కోసం వస్తున్న వారిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలు అభివృద్ధి వైపు ఉంటారన్నారు. అనంతరం గ్రామస్తులు గ్రామం నుండి గిరిజన వసతి గృహం వరకు రోడ్డు నిర్మించాలని కోరగా రూ.2లక్షలు మంజూరు చేస్తున్నట్లు వెంటనే పనులు కూడా ప్రారంభించాలని సూచించారు. అనంతరం ఝరి గ్రామంలో అనారోగ్యంతో బాధ పడుతున్న మచ్చర్ల భగీరతబాయిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని త్వరగా కోలుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, మండల కన్వీనర్ తోట వెంకటేష్, జిల్లా నాయకులు కాటిపెళ్లి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెల్మా శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు జీవన్ రెడ్డి, మగ్గిడి ప్రకాష్, స్థానిక సర్పంచ్ రఘునాథ్, కాటిపల్లి శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ వనమాల, రాంబాయి, మార్కెట్ డైరెక్టర్ లలిత, మహేష్, నర్సింలు, పొచ్చన్న, గజనంద్, దూస సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతంలోని రోడ్డును పరిశీలించిన ఏఐజీ

నవతెలంగాణ - బెజ్జూర్

మండలంలోని ఏటిగూడ నుండి పెంచికల్‌పేట్ మండలంలోని అగర్‌గూడ గ్రామానికి అటవీ ప్రాంతంలో వెళ్లే రహదారిని ఏఐజీ హరిణి ఆదివారం పరిశీలించారు. అటవీ నుండి రోడ్డు మార్గం ఉండడంతో బీటీ రోడ్డు వరకు అటవీ శాఖ అనుమతులు ఇవ్వక ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సూచన, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఢిల్లీ బృందానికి చెందిన ఏఐజీ హరిణి రోడ్డును పరిశీలించారు. ఈ మేరకు నివేదిక తయారుచేయనున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. అటవీ శాఖ అనుమతులు వస్తే అగర్‌గూడ, పెంచికల్‌పేట్, గుండెపెల్లి, కమ్మర్‌గాం తదితర గ్రామాలకు చెందిన ప్రజల ఇబ్బందులు తీరనున్నాయి. వారి వెంట డీఎఫ్ఓ విజయ్‌కుమార్, ఎఫ్ఆర్ఓలు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆత్రం సక్కు తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారుల్లో జైనూర్‌కు చెందిన నజియా బేగం, ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన యశ్వంత్ రావు, రాజుర గ్రామానికి చెందిన శివరాం, మోతుగూడ గ్రామానికి చెందిన శ్రీనివాస్, అడ గ్రామానికి చెందిన విజయ్ కుమార్, కెరమేరి మండలం బాబాజేరి గ్రామానికి చెందిన జంగు, వాంకిడి మండలంకు చెందిన లక్ష్మీబాయి, సునీల్, రెబ్బెన మండలానికి చెందిన గురవయ్య, సుదర్శన్, చుక్కయ్య, భీమయ్యలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న పేదలకు అండగా ఉంటామన్నారు. స్థానిక నాయకులు అటువంటి వారిని గుర్తించి తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా వందల కోట్ల రూపాయలు సహాయం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గాండ్ల సంఘం ఆధ్వర్యంలో బోనాలు



**ఆదిలాబాద్‌టౌన్ :** జిల్లా వ్యాప్తంగా ఆషాడ మాసం బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం అఖిల గాండ్ల తేలికుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక మర్వాడి ధర్మశాలలో నిర్వహించిన సామూహిక బోనాల జాతరకు ఎంపీ సోయం బాపురావు, బిజెపి జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్, జడ్పీ మాజీ చైర్పర్సన్ సుహాసినిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ మనీషాతో పాటు సంఘం నాయకులు, మహిళలు, రాజకీయ ప్రముఖులు, కుల బాంధవులు పెద్దఎత్తున తరలివచ్చారు. పోతరాజుల విన్యాసాలు, బోనాల కుండతో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బోనాల కుండలను ఎత్తుకుని శోభాయాత్ర చేపట్టారు. అంబేద్కర్ చౌక్, గాంధీచౌక్, దేవిచంద్‌చౌక్ మీదుగా అశోక్ రోడ్ పోచమ్మ ఆలయం వరకు ఈ శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. పోతరాజుల విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నారు. బోనాల పాటలపై నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పండగ ప్రాశస్త్యాన్ని తెలియచెప్పేలా నిర్వహించిన బోనాల పండుగ సంబరాలు అంబరాన్ని తాకాయి.

# వర్షంలోనూ పంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-ఉట్నూర్

పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె కొనసాగుతుంది. వర్షంలో కూడా సమ్మెను చేపట్టారు. ఆదివారం ఈ సమ్మెకు ఉట్నూర్ జెడ్పీటీసీ చారులత రాథోడ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచలేక వాళ్ల కుటుంబాలు రోడ్డు మీదకు వచ్చాయని అన్నారు. ప్రతి రోజు తెల్లవారుజామునే విధులకు హాజరైయ్యే కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు తగదని అన్నారు. పట్టణం, గ్రామాలన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో చెత్త చెదారం ఎక్కడికక్కడే పేరుకు పోతుందన్నారు. కార్మికులకు కనీస వేతనంతో పాటు అందరిని పర్మినెంట్ చేయాలని అన్నారు. మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే కేసీఆర్ ప్రభుత్వం సమస్యలను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున రాష్ట్రంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్మికులు ఉన్నారు.



**నార్నూర్ :** పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె వర్షంలో సైతం తమ సమ్మెను కొనసాగించారు. ఈ సమ్మె ఆదివారం 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ నిలబడి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను వివిధ రూపాల్లో నిర్వహిస్తునట్టు పంచాయతీ సీనియర్ కార్మికులు బానయ్య పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. సమ్మెలో వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు నాందేవ్, యశ్వంత్, అరవింద్ ఉన్నారు.

# బీసీ జనగణన సత్వరం చేపట్టాలి

- మంచిర్యాలలో బీసీ సంఘాల నిరసన దీక్ష



నవతెలంగాణ-హాజీపూర్

రాబోయే జనాభా లెక్కల్లో భాగంగా.. కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణన చేపట్టాలని వివిధ బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల ఐబీ చౌరస్తాలో నిరసన దీక్షను చేపట్టారు. బీసీ జనాభా లెక్కలు సేకరిస్తామని హామీని ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం.. అగ్రవర్ణాల ఒత్తిళ్లకు తలొగ్గి వెనక్కు తగ్గిందని ఆరోపించారు. బీసీల జనాభా లెక్కలు తేలితేనే.. రిజర్వేషన్లు, ఇతర సంక్షేమ ఫలాలు బీసీ ప్రజలకు న్యాయంగా దక్కుతాయని వారు పేర్కొన్నారు. జనాభా లెక్కల్లో కోళ్లు, మేకలు, పందుల లెక్కలు తీస్తుండగా.. ప్రభుత్వాలు బీసీలను పట్టించుకోకపోవడం అన్యాయమని వారు పేర్కొన్నారు. బీహార్ లోని నితీష్ కుమార్ ప్రభుత్వం బీసీ జనగణన చేపడితే అగ్రవర్ణ దురహంకారులు కోర్టుకెక్కి నిలుపుదల చేయించారని వారు తెలిపారు. బీసీ జనగణన కేంద్రమే చేపట్టాలని సుప్రీంకోర్టు సైతం తేల్చి చెప్పిందని వారు గుర్తు చేశారు. మండల్ కమిషన్ సమర్పించిన నివేదికలో జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ పరిణామం ఉండాలని తేల్చిచెప్పిందని, తాజా లెక్కలు లేవు కాబట్టి.. 1931 నాటి జనాభా లెక్కలనే ప్రాతిపదిక తీసుకుని బీసీ రిజర్వేషన్లను 27 శాతంగా నిర్ణయించిందని వారు తెలిపారు. బీసీల రిజర్వేషన్ సక్రమంగా అమలు కావాలంటే రాబోయే జనాభా లెక్కల్లో విధిగా బీసీ వర్గాల జనాభా లెక్కలు సైతం సేకరించాలని మండల్ కమిషన్ సిఫార్సు చేసిందని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ జన గణన చేపట్టేలా దేశవ్యాప్తంగా ఉన్న బీసీలు ఉద్యమిస్తున్నారని.. మంచిర్యాల జిల్లాలోనూ బీసీ వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించి బీసీ జనగణను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మండల కమిషన్ సిఫార్సులు పూర్తిగా అమలు చేసి బీసీల సంక్షేమానికి నిర్దిష్ట చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. బీసీ జనగణనను సాధించే దిశలో రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలు చేపడతామని వారు తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో బీసీ ప్రతినిధినే ఎమ్మెల్యేగా గెలిపించుకునే చైతన్యం జిల్లాలోని ప్రజల్లో రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్, సీనియర్ బీసీ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, తులా మధుసూధన్, యండి ఇబ్రహీం, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, మేరు సంఘం మంచిర్యాల మండల అధ్యక్షులు మాడిశెట్టి సత్యనారాయణ, పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక నాయకులు ఎర్రోల్ల నరేశ్, పద్మశాలి సంఘం నాయకులు చలమల్ల అంజయ్య, సుదర్శన్, అఖిల గాండ్ల తెలికుల సంఘం జిల్లా అధ్యక్షులు బుద్ధి చంద్రమౌళి, కురుమ సంఘం జిల్లా నాయకులు సమ్ము రాజన్న, బీసీ నాయకులు నీరటి రాజన్న, మొగిళి తిరుపతి, కొండ శంకరయ్య, సలీం, సురేంద్ర చారి, శ్రీనివాస్, డిఎల్ స్వామి, సోమయ్య, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధారి మైసమ్మ బోనాల ఉత్సవాలు



నవతెలంగాణ-మందమర్రి

బొక్కలగుట్ట గ్రామ పంచాయతీ అటవీ ప్రాంతంలో జాతీయ రహదారి పక్కన కొలువైన గాంధారి మైసమ్మ దేవాలయం వద్ద ప్రతి ఆషాడ మాసం చివరి ఆదివారంలో నిర్వహించే బోనాల పండుగ జాతరను ఆదివారం భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందడానికి జిల్లా నలుమూలల నుండి రాజకీయ పార్టీల నాయకులు, అధ్యక్షులు, ఇంచార్జిలు హాజరై మైసమ్మకి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకి ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ, పోలీస్ శాఖ, ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు చేసింది. టెంట్లు వేసి బారికేడ్లని, జంతు బలుల కోసం ప్రత్యేక ప్లాట్ఫామ్ లని నిర్మించింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంచిర్యాల జిల్లా డీసీపీ సుధీర్ కేకన్ ఐపీఎస్ పర్యవేక్షణలో మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి, బెల్లంపల్లి టౌన్ సీఐ శంకరయ్య, తాండూర్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 13 మంది ఎస్ఐ లు, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లతో కలిసి మొత్తం 150మంది పోలీసులు విధులు నిర్వహించారు. వాహనాల పార్కింగ్ కొరకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కుల సమ్మయ్య, ప్రధాన అర్చకులు భీమోజు రమణా చార్యులు, అర్చకులు లవకుమార చారి, కుశ కుమార చారి, రాఘవులు, సాయి, సత్యం చార్యులు, బిఆర్ఎస్ మందమర్రి పట్టణ అధ్యక్షులు జె. రవీందర్, పట్టణ ఇంచార్జి బి శ్రీను, సూరిబాబు, రాం వేణు, టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి సంజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రాజా రమేష్, స్, కమిటీ కార్యవర్గ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బొక్కలగుట్టలో గాంధారి మైసమ్మ ఆషాడ మాస బోనాల జాతర ఆదివారం ఘనంగా జరిగింది. ఈ జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతరలో మున్సిపల్ చైర్మన్ జంగం కళ అమ్మవారి బోనం ఎత్తకొని ర్యాలీగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్ అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



రామకృష్ణాపూర్

**నస్పూర్ :** నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆదిపరాశక్తి ఆలయంలో ఆదివారం ఆషాడ మాస బోనాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు బోనాలతో భక్తిశ్రద్ధలతో ఆదిపరాశక్తి అమ్మవారిని దర్శించుకున్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ -ప్రేమ్‌సాగర్‌రావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ సంవత్సరం కూడా అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



నస్పూర్

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ముధోల్

వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి ధనరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నాలుగో వార్డులో జునైరా ఫాతిమా(6)కు డెంగ్యూ నిర్ధారణ అయిందని, దీంతో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తం అయ్యారని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉండటం వల్ల చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది డెంగ్యూ నిర్ధారణ అయిన కాలనీలో యుద్ధ ప్రాతిపదికన మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ చల్లడం జరిగిందన్నారు. ప్రజలు భయాందోళనకు గురి కావద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేయడంతో పాటు పూర్తి చికిత్సను అందించడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాలనీలో ఇంటింటికి తిరుగుతూ వివరాలను సేకరించారు. అనంతరం మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎన్విబిడిసిపి ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజారమేష్, నిర్మల్ ఉప వైద్యాధికారి రాజేందర్, భైంసా డివిజన్ ఉపవైద్యాధికారి ఇద్రిస్ గోరి, వైద్యాధికారి ఆకాష్, హెల్త్ సూపర్వైజర్లు దత్తురాం, ఇంతియాజ్, ఎంపీడీవో సురేష్ బాబు, గ్రామపంచాయతీ ఈఓ పవన్, ఏఎన్ఎంలు జ్యోతి, విజయ, సిబ్బంది సుభాష్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## టీఎస్‌యూటీఎఫ్ ధర్నా నోటీసుకు స్పందించిన ఆర్జేడీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉపాధ్యాయుల నుండి విరాళాల పేరుతో బలవంతపు వసూళ్లు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన యాపల్‌గూడ ప్రధానోపాధ్యాయునిపై టీఎస్‌యుటిఎఫ్ జిల్లా శాఖ ఇటీవల ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు రెండు దఫాలుగా ప్రాథమిక విచార జరిగినా చర్యలు తీసుకోవడంలో ఆర్జెడి కార్యాలయం వైఖరిని నిరసిస్తూ వరంగల్‌లోని ఆర్జేడీ కార్యాలయం ముందు ధర్నా చేయాలని జిల్లా శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నోటిఫికేషన్‌కు స్పందించిన ఆర్జెడి సీసీఏ నిబంధనల ప్రకారం సదరు ప్రధాన ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేసినట్లు టిఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ స్వామి, వి అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్జెడి తీసుకున్న ఈ చర్యల పట్ల జిల్లా కమిటీ అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రధానోపాధ్యాయుడు అవినీతికి పాల్పడిన విషయాన్ని ఆర్జేడీ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ తీసుకున్న చర్యలు మైనర్ పెనాల్టీగా ఉండడం సరైనది కాదని తెలిపారు. ప్రాథమిక విచారణలో అవినీతి రుజువైనా సమగ్ర దర్యాప్తు పేరుతో ఇంతకాలం జాప్యం చేయడం చివరకు సమగ్ర విచారణ జరగకుండానే కేవలం స్వల్ప దండన, హెచ్చరికల పేరుతో శిక్ష విధించడం అంటే అవినీతిని అదుపు చేయడంలో ఉన్నతాధికారుల చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా ఇంతటితో సరిపెట్టకుండా వెంటనే సమగ్ర విచారణ జరిపించడం, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రోడ్ల నిర్మాణాలకు రూ.12 కోట్లు మంజూరు



నవతెలంగాణ- జన్నారం

మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలకు ట్రైబల్ వెల్ఫేర్ నుంచి రూ. 12 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే రేఖానాయక్ తెలిపారు. హైదరాబాద్లో రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా రూ. 12 కోట్లు మంజూరు చేస్తూ సంబంధిత ముఖ్య కార్యదర్శికి సిఫార్సు చేయడం జరిగిందని రేఖానాయక్ తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నారని, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఆమె వెంట జన్నారం మండల పార్టీ అధ్యక్షులు గుర్రం రాజారాం రెడ్డి, వైస్ ఎంపీపీ సుతారి వినయ్‌కుమార్, ఎంపీటీసీ రియాజొద్దిన్, రోటిగూడ ఉప సర్పంచ్ భారతపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పతకాలు పొందడం అభినందనీయం



**ఆదిలాబాద్ రూరల్ :** పోలీసు శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ సేవా పతకాలు పొందిన ఏఆర్ ఎస్ఐ అనుముల ఆశన్న, కానిస్టేబుల్ మామిల్ల శ్రీనివాస్‌లను యాపల్‌గూడ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మార్కండేయ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. వారి సేవలను కొనియాడారు. మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సన్మానించిన పద్మశాలి సంఘం సభ్యులకు కృతజ్ఞతలు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పద్మశాలి సంఘం సభ్యులు మామిళ్ళ భూమయ్య, అధ్యక్షుడు ఎనగందుల కృష్ణ, ప్రధాన కార్యదర్శి అనుముల ఆశన్న, కోశాధికారి వామన్, మామిల్ల బాపు,దేవన్న,నాగన్న,రాజు,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి బురదమయమైన రోడ్డు

**వాంకిడి :** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని తమేళ గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా బురదమయంగా మారి నడవలేని పరిస్థితికి చేరుకుంది. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డు మీదుగా ప్రయాణిస్తుండగా కింద పడిన సంఘటనలు అనేకమున్నాయి. తమేళ గ్రామం నుండి మండల కేంద్రానికి రావాలంటే బురదలో కూరుకుపోయి గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో దాదాపుగా 200 కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే బురద ఉండడంతో నడవలేని పరిస్థితిలో కొంతమంది పాఠశాలలకు వెళ్లలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నిర్మల్



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎర్రవోతు రాజేందర్ జన్మదినం సందర్భంగా ప్రియదర్శిని నగర్‌లోని ఆయన నివాసంలో ఆదివారం మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందచేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జగడం రాజు, జుట్టు దినేష్, మైస అరవింద్, భూమన్న, హరీష్, పూదరి బిట్టు ఉన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సీఐ సురేష్

నవతెలంగాణ- ఆసిఫాబాద్

పట్టణ పరిధిలో ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ జవ్వాజి సురేష్ ఆదేశించారు. స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రహదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఆటోలు నడపకూడదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడపకూడదని సూచించారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా తెలియని నెంబర్ నుండి ఫోన్లు వస్తే పూర్తి సమాచారం అందించకూడదన్నారు. ఫోన్ లకి వచ్చే ఓటిపి లాంటివి ఎవరికి చెప్పకూడదన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేయకూడదని సూచించారు. అటువంటివి ఏవైనా డ్రైవర్ల దృష్టికి వస్తే తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ రమేష్, ఎస్సై రాజేశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బరంపూర్ కొత్త మండలంగా ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని బరంపూర్ గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని చుట్టుపక్క గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు ఆదివారం రైతు వేదిక భవనంలో కొత్త మండలాన్ని ఏర్పాటు చేయాలంటూ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ బొల్లారపు బాబన్న మాట్లాడుతూ బరంపూర్ గ్రామానికి అనేక గ్రామాలు ఉండటంతో తలమడుగు మండలానికి వెళ్లాలంటే రవాణా సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా అధికారులు ప్రజల కష్టాలను గమనించి వెంటనే బరంపూర్ కొత్త మండలంగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు గ్రామస్తులు కేదారేశ్వర్‌రెడ్డి, మల్లేష్, మేకల మల్లన్న, న్యాయవాది మేకల మధుకర్, రాజేశ్వర్, రంజిత్‌రెడ్డి, అశోక్, ప్రతాప్, నర్సయ్య, ఆశన్న, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై విమర్శలు చేస్తే ఊరుకోం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని ఆదిలాబాద్ జనసేన నాయకులు రాకేష్ అజాద్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జనసేన అభిమానులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇటీవల వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్ వ్యక్తి గత జీవితంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఫ్యామిలీ జోలికి వస్తే ఊరుకోమని నోరు అదుపులో పెట్టుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షుడు వినయ్, జన సైనికులు సంతోష్, షేరు, తిరుపతి పవన్ గాజు, రామ్, అజయ్ పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకై ఆన్‌లైన్ పరీక్షకు 81 మంది హాజరు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీసీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ కం మెయిన్స్ 9 నెలల ఉచిత శిక్షణ కోసం ఆన్‌లైన్ ఎంపిక పరీక్ష ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాల ఉదయం నిర్వహించిన పరీక్షకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి 81 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రాజలింగు, కళాశాల ప్రిన్సిపాల్ పున్నారావు, స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఫ్యాకల్టీ , సిబ్బంది కృష్ణ, నరేష్, ఎర్రమ్మ, అనూష, శ్రీవాణి పాల్గొన్నారు.

## ఘనంగా కేతేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని వాన్వట్ గ్రామంలో మేధరుల ఆరాధ్య దైవమైన కేతేశ్వరస్వామి విగ్రహాన్ని ఆదివారం ప్రతిష్ఠాపన చేసి ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మేదరి కులస్తుల దైవం ప్రతి సంవత్సరం పూజ చేయడం జరుగుతుందన్నారు. పాడిపంటలు పండి, సుఖ సంతోషాలతో, పిల్లాపాపలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అశోక్, నరహరి, మోహన్, జితేందర్, మహిళలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని నాయకులు కార్యకర్తలతో స్థానిక రాధేరాధే గోషాలలో బీజేపీ ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ మాట్లాడుతూ టిఫిన్ బైఠక్ అనే ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోడీకి ఎంతో ఇష్టమైనదని ఈ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు తమ ఇంటి వద్ద నుండే తనకు కావాల్సిన టిఫిన్ తీసుకువచ్చి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఒక దగ్గర కూర్చొని చర్చిస్తూ భోజనాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ఎన్నికల తరుణంలో తీసుకోవాల్సిన చర్యలను, కార్యక్రమాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాలా మున్నా, మయూర్ చంద్ర, విజయ, నగేష్, వేణుగోపాల్, లోక ప్రవీణ్, సుహాసినిరెడ్డి, చిలుకూరి జ్యోతిరెడ్డి, జోగు రవి, సోమ రవి, ఆకుల ప్రవీణ్, రఘుపతి, గంగారెడ్డి, దత్త, రవి రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుధ్య లోపం.. పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

ఖానాపూర్ మున్సిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యంతో వార్డుల్లో పారిశుధ్యం లోపిస్తోంది. అధికారుల పర్యావేక్షణ లేక నాళాలు నిండిపోయి కంపుకొడుతున్నాయి. దీంతో ఆయా వార్డుల్లోని ప్రజలు అనారోగ్యాల బారిన పడుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. పాలకవర్గం అధికారుల నిర్లక్ష్యం కారణంగా, నాళాలు నిండి ప్రజలు ఇబ్బంది కరంగా మారాయి. పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు నాళాల్లోని చెత్తను తీస్తున్న అది ప్రయోజనకరంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖానాపూర్ మేజర్ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయ్యింది. గ్రామపంచాయతీ ఉన్నప్పుడు గ్రామంలో చిన్న మురుగు కాలువలు నిర్మాణంలో ఉన్నాయి. ఇప్పుడు ఖానాపూర్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయి రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది. పట్టణంలో పురాతన నాళాలు ఉండటంతో అవి తొందరగా నిండిపోయి. పారిశుధ్యం లోపిస్తోంది. నాళాలు పెద్దవిగా నిర్మించి మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

**పట్టించుకోని అధికారులు...**

ఖానాపూర్ మున్సిపాలిటలో పారిశుధ్యం లోపిస్తోంది. ప్రతి రోజు మున్సిపాలిటీలోని వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది పర్యావేక్షణ చేసి పారిశుధ్య పనులు చేపట్టాలి. ఎక్కడ మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, కాని అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడి మురుగు అక్కడే నిలిచిపోయి. కాలనీల్లో కంపుకొడుతున్నాయి. 3,4వార్డుల్లో డ్రైనేజీలు అస్తవ్యస్థంగా మారి దోమలకు అవాసాలుగా మారుతున్నాయి. వర్షాకాలం కావడంతో రోగాలు వ్యాప్తిచెందే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు నీరు నిల్వ ఉండాకుండా చూడాలని, మురుగు కాలువలను పెద్ద నాళాలుగా నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రచార ఆర్భాటంగా పట్టణ ప్రగతి...**

ప్రతి ఏడాది ప్రభుత్వం పట్టణ ప్రగతి పేరుతో నిధులను ఖర్చుచేస్తోంది. సదరు నిధులతో అవసరమైన చోట దీర్ఘకాలిక పనులు చేస్తే ప్రయోజనం చేకూరుతుంది. అలా కాకుండా రికార్డుల్లో పనులు జరిపించామన్నట్లుగా, రికార్డు చేసి, నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకవర్గ సభ్యులు సమస్య ఉన్న చోట దృష్టి సారించి, పూర్తిస్థాయి పనులు జరిపించాలని స్థానికులు కోరుతున్నారు.

### కౌన్సిలర్లు పట్టించుకోవాలి

**కరిపె రంజిత్ స్థానికుడు**



మూడు, నాలుగు వార్డుల్లో డ్రైనేజీలు సరిగా లేవు. ఉన్న కాలువలు కూలిపోయి మురుగు పేరుకుపోయింది. వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలి.పట్టణంలోనే పాత ప్రాంతమైన శ్రీరాంనగర్ లోని 3, 4వ వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి.

# బిక్షాటన చేస్తూ పంచాయతీ కార్మికుల నిరసన

నవతెలంగాణ-బాసర

పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 11వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని పురవీధుల గుండా పంచాయతీ కార్మికులు తిరుగుతూ భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించే వరకు నిరసన కొనసాగిస్తామని పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దేవరావు అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు నగేష్, గంగాధర్, దేవన్న, సరుబాయి, కిరణ్, లయాక్, అప్రోజ్ పాల్గొన్నారు.

**తాంసి:**తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, వేతనం పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని గత 11రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం మొండివైఖరిని అవలంభిస్తోందని అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వీధుల్లో తిరుగుతూ బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు విలాస్ మాట్లాడుతూ గ్రామాన్ని రోగాల బారిన పడకుండా ప్రతిరోజూ చెత్తతో పాటు మురికి కాలువలు పరిశుభ్రంగా ఉంచే మాకు సీంఎ కేసీఆర్ మాపై పెద్ద మనసు వేతనాలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు




శ్రీనివాస్. పొచ్చన్న, రాములు, రాజు, నర్సింగ్, భూమన్న విలాస్, గంగన్న ఉన్నారు.

# ఘనంగా బోనాల పండుగ




నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని తిరుమలనగర్‌లో నిర్వహించిన బోనాల పండుగ వేడుకల్లో మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని ప్రత్యేక పూజలతో ఆరాధించారు. బోనాలు సమర్పించడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా కాలనీలో మొక్కలు నాటి వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. పర్యావరణ సమతుల్యతలో మొక్కల ప్రాధాన్యతను గుర్తించి, ప్రతి ఒక్కరు వాటి సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మణ్, కాలనీ అధ్యక్షులు కొప్పుల దేవిదాస్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌సింగ్, చంద గణేష్, కృష్ణ, రమేష్, నవనీత్, జగదీశ్వర్‌రెడ్డి, భోజరెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

**నిర్మల్ :**జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ కాలనీలో సమైక్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పవిత్రమైన ఆషాఢమాస బోనాలు పండుగను ఆదివారం వైభవంగా నిర్వహించారు. బోనాల ఉత్సవానికి ఆషాఢమాసానికి మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము హాజరయ్యారు. కాలనీ నుంచి స్థానికంగా ఉన్న పొచ్చమ్మ తల్లి ఆలయం వరకు మహిళలు బోనాలు ఎత్తుకొని, పోతా రాజులా ఆటలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడారు. పురపాలక సంఘం తరపున ఆషాడ మాస బోనాల సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల వద్ద భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అబ్దుల్ మతిన్, సమైక్య సంక్షేమ సంఘం అధ్యక్షులు కోడె దేవేందర్, రవీందర్ ప్రధాన కార్యదర్శి మాచర్ల బోజన్న, అఖిల్, కోశాధికారి సంఘ సభ్యులు, మహాలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**బాసర :** మండల కేంద్రంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రజలు బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. భాజా భజంత్రీలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా పడి, పాడిపంటలు పండాలని కోరుతూ పూజలు చేశారు. అనంతరం ప్రజలు వనభోజనాలు నిర్వహించారు.




# ఉత్సాహభరిత వాతావరణంలో ఈత పోటీలు




నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి ఈత పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలోని ఈత కొలనులో పోటీలు నిర్వహించగా, క్రీడా శాఖా అధికారులు, కోచ్‌లు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. జూనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో జిల్లాస్థాయి పోటీలను నిర్వహించగా, గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ విభాగాల్లో బాల బాలికలు పాల్గొన్నారు. మొత్తం అరవై మంది పోటీల్లో పాల్గొనగా ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ స్విమ్మింగ్ పూల్‌లో ఈనెల 23, 24వ తేదీల్లో రాష్ట్ర స్థాయి ఈత పోటీలు జరగనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా స్విమ్మింగ్ కోచ్ కొమ్ము కృష్ణ మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలబాలికలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశామని అన్నారు. జిల్లా కీర్తిని ఇనుమడింప చేసేలా రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటాలని సూచించారు. ఈతలో ఆసక్తి కలిగిన వారికి అత్యుత్తమ శిక్షణ అందిస్తూ వారు క్రీడలో రాణించేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో జిల్లా నుంచి మరింత మంది క్రీడాకారులను తయారు చేసేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, పెటా అధ్యక్షులు కోరెడ్డి పార్థసారథి, స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ మహేంద్రజిత్ కుమార్, కోచ్‌లు కొమ్ము కృష్ణ, చంద్రకాంత్, రాకేష్, శ్రీనివాస్‌గౌడ్, గజుగౌడ్ పాల్గొన్నారు.

## 19న నాసిక్‌లో మాలీల జాతీయ స్థాయి సమ్మేళనం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అఖిల భారతీయ మాలీ మహా సంఘం స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని మహారాష్ట్రలోని నాసిక్‌లో జులై 19న మాలీల జాతీయ స్థాయి సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని పూలే గెస్ట్ హౌస్‌లో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ నుంచి తన ఆధ్వర్యంలో పలువురు సమావేశానికి హాజరుకానున్నారని తెలిపారు. మాలీలను ఎస్టీల జాబితాలో చేర్చాలని, ఈ సమావేశం ముఖ్య డిమాండ్ అని అన్నారు. సమావేశంలో నాయకులు ఉన్నారు.



## కార్మిక గర్జనను జయప్రదం చేయాలి



నవతెలంగాణ- నిర్మల్

కార్మిక సమస్యల సాధనకై ఆగస్టు 4 తేదీన హైదరాబాదులో జరిగే కార్మిక గర్జనను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కె. రాజన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో వాల్ పోస్టర్ లను విడుదల చేసారు. ఈ సందర్భంగా మాట్లాడారు. చాలీచాలని జీతభత్యాలతో పాటు ఎలాంటి సామాజిక భద్రత లేని స్థితిలో కార్మికులు కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. వారికి కనీస వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనాల షెడ్యూల్ జీవోలు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మికుల హక్కులను కాపాడాన్నారు. అసంఘటిత కార్మికులకు బీడీ కార్మికులకు కనీస పెన్షన్ రూ.6000 పాటు జీవన భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం వేలాదిమంది కార్మికులతో ఆగస్టు 4 తేదీన మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాదులో జరుగు కార్మిక గర్జన జయప్రదం చేయాలని కార్మిక లోకానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐ ఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఆర్. రామ లక్ష్మణ్, ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల సంఘం అధ్యక్షులు కిషన్, కార్యదర్శి కె.సాయన్న, పిడబ్ల్యు జిల్లా కార్యదర్శి కె లక్ష్మి, ఆనంద్, లక్ష్మణ్, వర్మ మునీర్ నరసయ్య పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



నవతెలంగాణ-జేల

కరెంటు కష్టాలు ఎదురుకాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని, గతంలో రైతులకు ఇచ్చే కరెంటు కోసం ధర్నాలు చేసిన విషయం ఇప్పటికీ మరవలేమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం మండలంలోని సిర్సన్న గ్రామంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి, పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో కరెంటు కోసం అసెంబ్లీ ఎదుట ధర్నాలు చేసే పరిస్థితి ఉండేదని అన్నారు. కాని ప్రస్తుతం రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రజలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, వాటిని పరిష్కరిస్తున్నామని అన్నారు. సిర్సన్న గ్రామస్తులు ఏండ్లుగా ఎదురుచూస్తున్న సబ్‌స్టేషన్ నిర్మాణం సైతం పూర్తికానుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంస్థలకు నిరంతరాయంగా విద్యుత్ అందిస్తుండటంతో హైదరాబాద్‌లో పెట్టుబడులు భారీగా పెరిగాయని తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాత్రం మూడు గంటల విద్యుత్తే సరిపోతుందని రైతులపై అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. కరెంటు వల్ల రైతులు, ప్రజలు బాగుపడటాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రావుత్ మనోహర్, ఎస్ఈ సంపత్ కుమార్, డీఈ హరికృష్ణ, డీఈ ప్రభాకర్, ఏడీ దేవగౌడ్, ఏఈ సంతోష్, బీఆర్ఎస్ నాయకులు గంభీర్ ఠాక్రే, ఒళ్లఫ్‌వార్ దేవన్న, కిషన్ వైద్య, దీపక్‌గౌడ్, సుదాంరెడ్డి, దంతెల వినోద్, సర్పంచ్‌లు గోదురి భూమన్న, ఇంద్ర శేఖర్, తేజరావ్ వాడ్కర్, విపిన్ ఖోడే పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయక పోతే ఎన్నికలు బహిష్కరిస్తాం

నవతెలంగాణ-బోథ్



బోథ్ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ చేయకపోతే అవసరమైతే ఎన్నికలను బహిష్కరిస్తామని బోథ్ సాధన సమితి డిమాండ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని షాదిఖానలో రెవెన్యూ సాధన సమితి సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని సంఘాలకు చెందిన నాయకులు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నిజాం కాలంలో ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, బోథ్‌లు తాలూకాలుగా ఉన్నప్పటికీ ప్రస్తుతం నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్,లు నేడు తెలంగాణ రాష్ట్రంలో జిల్లా కేంద్రాలుగా మారగా బోథ్ మాత్రం నియోజకవర్గ కేంద్రానికి పరిమితమైందని అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ కేంద్రంలో ఉండాల్సిన కార్యాలయాలు సైతం పక్క మండలాలకు తరలిపోవడంతో అన్ని అర్హతలు కలిగిన బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా చేయాలని బోథ్ రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు అన్నారు. అలాగే బోథ్‌లోనే డీఎస్పీ కార్యాలయం, తరలిపోయిన కార్యాలయాలు పీఆర్, ఆర్ అండ్ బి, ఆర్‌డబ్ల్యూఎస్, ఎలక్ట్రిసిటీ, తదితర కార్యాలయాలను బోథ్‌లోనే ఏర్పాటు చేసి బోథ్ అస్తిత్వాన్ని కాపాడాలని తెలిపారు. లేనిపక్షంలో రాబోవు ఎన్నికల్లో ఎన్నికలను సైతం బహిష్కరించడానికి వెనుకాడబోమని రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో తాత్కాలిక కమిటీని ఏర్పర్చి ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు వెళ్తున్నట్టు సూచించారు. సోమవారం నుంచి మండల కేంద్రంలో రిలే దీక్షలు ప్రారంబిస్తునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సిగ్నల్స్ సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని బొందిడి గ్రామంలో మొబైల్స్ సిగ్నల్స్ సరిగ్గా పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోయారు. ప్రస్తుతం ఇంటర్నెట్ కాలంలో మొబైల్, ఇంటర్నెట్, పింఛన్, బియ్యం తీసుకోవాలంటే సిగ్నల్ అందాలి లేకపోతే ఫోన్లు అన్ని మూగ పోతాయిని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికి సిగ్నల్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా భీమన్న పండగ

నవతెలంగాణ-సారంగాపూర్



మండల కేంద్రంలోని బీమన్న ఆలయంలో ఆదివారం నాయక్ పోడ్ కుల సంఘం ఆధ్వర్యంలో భీమన్న పండగ ఘనంగా నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురువాలని అధిక పంటలు పండాలని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సట్ల అశోక్, జిల్లా అధ్యక్షుడు శంకర్, మండల నాయకులు చిన్నయ్య, గంగారాం, బోజన్నా, గంగన్న, రాజేశ్వర్, మల్లేష్ పాల్గొన్నారు.

## గిరిజన ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా బదిలీచేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

317 జీఓ ద్వారా వివిధ జిల్లాల నుంచి బదిలీపై వచ్చిన గిరిజన ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు బదిలీ చేయాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు తొడసం శ్రీనివాస్ డిమాండు చేసారు. జిల్లా కేంద్రంలో సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317జీఓ ద్వారా ఇతర జిల్లాల నుండి అనేకమంది గిరిజన ఉపాధ్యాయులు జిల్లాకు వచ్చి కుటుంబాలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు స్థానికత ఆధారంగా జిల్లాల కేటాయింపు చేయాలని లేదంటే సమస్య పరిష్కరించేంతవరకు పోరాటాలు ఆపేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, నాయకులు నారాయణ కైలాస్, సంతోష్, సురేందర్, మహేశ్వర్, వినాయకరావు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకుడు రావి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని కాంగ్రెస్ తరపున ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమన్నారు. అనంతరం మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. మండలకేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం సమస్యలతో సతమతమవుతుందని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అసహాబేగ్, పోతపెల్లి సర్పంచ్ దాసరి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు బొయిరె బండు, లచ్చన్న, గణపురం బాపూజీ పాల్గొన్నారు.

**ముధోల్ :** తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో జీపీ కార్మికులు భిక్షాటన చేసిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వకరు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గత 11 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవటం దారుణమని అన్నారు.

## పాత పెన్షన్ సాధనకై ఉద్యమించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

పాత పెన్షన్ సాధనకు ప్రతి ఒక్క ఉద్యోగి పోరాటం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకట్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీపీఎస్ వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ 'జాయింట్ ఫోరం ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్' ఐక్య వేదిక ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు, పోరాటాలు చేపడుతున్నట్టు స్పష్టం చేశారు. అందులో భాగంగా ఈ నెల 23 ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబోయే సదస్సుకు జిల్లా నుండి ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని కోరారదు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ స్వామి, వీ.అశోక్, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామేశ్వర్, టీఎస్‌పీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రియాజ్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు టి.సూర్యకుమార్, కోశాధికారి కె.కిష్టన్న, జిల్లా కార్యదర్శులు కె.శ్రీనివాస్, సి.విలాస్, గౌస్ మొహినొద్దీన్, ఇ శివన్న, సోషల్ మీడియా కన్వీనర్ కె.శంకర్ పాల్గొన్నారు.

## గోలేటిలో రాష్ట్రస్థాయి యోగా పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-రెబ్బెన

గోలేటి సీఈఆర్ క్లబ్‌లో నటరాజ కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి యోగా పోటీలను జిల్లా యోగా అధ్యక్షుడు కేసరి ఆంజనేయులుగౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆజ్మీర ఆత్మారాం నాయక్, బెల్లంపల్లి ఏరియా జీఎం జి దేవేందర్, టీబీజీకేయస్ ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసింది భారతదేశమేనని, సనాతన ధర్మాలకు భారతదేశం ప్రపంచ గురువు అని, యోగా చేయడం ద్వారా అనేక రోగాలు మాయమై ఎటువంటి రోగాలు రాకుండా ఉంటాయని తెలిపారు. అనేక రోగాలను నయం చేసే అద్భుతమైన శక్తి యోగాకు ఉంటుందన్నారు. ప్రపంచ దేశాలన్నీ యోగావైపు చూస్తూ భారతదేశంలోని యోగా టీచర్లను ఎగుమతి చేసుకుంటున్నారని, సాఫ్ట్‌వేర్ రంగం ఏదైతే ఇతర దేశాలు తీసుకొచ్చాయో అదేవిధంగా యోగాను భారతదేశం ప్రపంచ దేశాలకు పరిచయం చేసిందని తెలిపారు. యోగాను తప్పకుండా అందురు పాటించి యోగా పోటీల్లో జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో, రాష్ట్రస్థాయి నుండి దేశంలోనే పేరు తెచ్చుకోవాలన్నారు. మారుమూల గోలేటి గ్రామం నుండి కేసరి అలేఖ్య రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని ఎన్నో అవార్డులు సాధించడమే కాకుండా భారతదేశ అవార్డులు కూడా పొందడం జరిగిందన్నారు. ఇలాగే యోగా పోటీల్లో అందరూ పాల్గొని యోగా అధ్యక్షుడు కేసరి ఆంజనేయులుగౌడ్‌కు పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బోగె ఉపేందర్, గుల్బం చక్రపాణి, ఓదెలు, పాఠశాలల విద్యార్థులు, యోగా టీచర్లు మల్లేష్, రాజు పాల్గొన్నారు.

## పట్టణంలో ఇంటింటికి టీడీపీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం తెలుగు యువత అధ్యక్షుడు గాలిపెల్లి నాగన్న ఆధ్వర్యంలో పట్టణంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని దస్నాపూర్, పిట్టలవాడ కాలనీలలో పర్యటించారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచ్చన్న, అంకుష్, రాజేశ్వర్, ప్రేమ్ కుమార్, సందీప్, సాయి, శ్రీనివాస్, గణేష్, మహిళ నాయకురాలు పొచ్చక్క, సంగీత, సువర్ణ ఉన్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్లేవి..?

- లబ్దిదారులను ఎంపిక చేసి నాలుగు నెలలైనా అప్పగించని వైనం
- ఇంకా అసంపూర్తిగానే పనులు
- ఇదే అదునుగా డబ్బులు వసూలు చేస్తున్న దళారీలు

- చింతలమానెపల్లి మండలానికి చెందిన ఒక వ్యక్తికి రెండు డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇప్పిస్తానని ఒక దళారీ రూ.4 లక్షలు వసూలు చేశాడు. ఇళ్ల పంపిణీ ప్రారంభమైనపుడు ఇంటి తాళం చెవిని నీకు అప్పచెపుతానని ఇప్పటికీ అతను చెపుతూ ఉండడం గమనార్హం. తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు తెలివిగా అతన్ని పట్టి పోలీసులకు అప్పగించాడు.
- పట్టణానికి చెందిన ఒక కౌన్సిలర్ భర్త డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇప్పిస్తానని సర్‌సిల్క్‌కు చెందిన ఒక వ్యక్తి నుండి రూ.50 వేలు డిమాండ్ చేశాడు.
- స్థానిక పోచమ్మ బస్తీకి చెందిన ఒక దినసరి కూలీకి ఇల్లు ఇప్పిస్తానని అధికారపార్టీ నేత రూ. 50 వేలు తీసుకున్నాడు. ఇప్పుడు అడిగితే నువ్వు దరఖాస్తు చేసుకోకపోతే నేనేమీ చేయాలని చేతులెత్తేశాడు. రూ.50వేల గురించి అడిగితే రేపు మాపంటూ తింపుతున్నాడు.



ఇంకా అసంపూర్తిగానే పనులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఇలాంటి సంఘటనలు కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో మరెన్నో ఉన్నాయి. వీటన్నింటికి కారణం అధికారుల నిర్లక్ష్యమేనని చెప్పవచ్చు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణమే పూర్తి కాకున్నా అధికారులు హడావుడిగా దరఖాస్తులు స్వీకరించి, లక్కీ డ్రా ద్వారా లబ్దిదారులను ఎంపిక చేశారు. ఎంపిక చేసి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆ ఇండ్లను లబ్దిదారులకు అప్పగించలేదు. ఇదే అదనుగా భావించిన మధ్య దళారీలు ఇప్పటికీ వార్డులలో తిరుగుతూ ఇండ్లు ఇప్పిస్తామని చెపుతూ రూ. లక్షలు వసూలు చేస్తున్నారు.



పట్టణ ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం బోరిగాం శివారులోని సర్వే నెంబర్ 139లో పదెకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించింది. ఈ స్థలంలో రూ.25.44 కోట్లతో ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. 2018, ఆగష్టు రెండో తేదీన మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఈ పనులను ప్రారంభించారు. 20 బ్లాక్‌లలో జీ+2 విధానంలో మొత్తం 480 ఇండ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. కాని ఇప్పటికీ కేవలం 288 ఇండ్ల నిర్మాణం మాత్రమే పూర్తయ్యింది. ఈ ఇండ్లల్లో కూడా ఇంకా సున్నాలు వేయడం, సెప్టిక్ కుండీలను అమర్చడం పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఇప్పటికే కిటికీలకు అమర్చిన అద్దాలు ఒకటొకటిగా పగులుతున్నాయి. కిటికీ తలుపులు వంకర పోతున్నాయి. ఈ ఇండ్లకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేదు. మురికి కాలువల నిర్మాణం ఇప్పటివరకు చేపట్టలేదు. ఇంకా 192 ఇండ్ల నిర్మాణం పిల్లర్ల దశలోనే ఉంది. స్థల వివాదం కారణంగా పనులు నిలిచిపోయాయి.

### హుటాహుటిన దరఖాస్తుల స్వీకరణ

అప్పటి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశాల మేరకు నిర్మాణం పూర్తయ్యిన 288 ఇళ్లను లబ్దిదారులకు జనవరి 15లోగా పంపిణీ చేసేందుకు అధికారులు నిర్ణయించి దరఖాస్తులు స్వీకరించారు. పూర్తి కాని ఇండ్లను కేటాయించేందుకు జనవరి నెలాఖరు వరకు దరఖాస్తులు స్వీకరించారు. పట్టణంలోని 30 వార్డుల నుండి 5,372 దరఖాస్తులు రాగా ఇందులో నుండి వార్డుల వారీగా సర్వేచేపట్టి 911 మంది అర్హులను ఎంపిక చేశారు. అర్హుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో మార్చి రెండో తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించినా, వాటిని అధికారులు పరిగణలోనికి తీసుకోలేదు. మార్చి పదో తేదీన డ్రా తీసి లబ్దిదారులను ఎంపిక చేశారు. నాలుగు నెలలు గడిచినా ఇప్పటి వరకు వారికి ఇండ్లు కేటాయించలేదు.

### దళారులదే హవా

లబ్దిదారుల ఎంపిక పూర్తయినా దళారులు మాత్రం ఇంకా అమాయకులను మోసం చేస్తూనే ఉన్నారు. ఇండ్లు ఇప్పిస్తామని చెపుతూ ఇప్పటికీ వేలాది రూపాయలు వసూలు చేస్తూనే ఉన్నారు. లబ్దిదారుల ఎంపిక పూర్తయ్యింది కదా అని అడిగితే 'అది తమ చేతుల్లో పని, మీకెందుకు మీకు ఇంటి తాళం చెవి అప్పచెపితే చాలు కదా' అంటూ మాయమాటలు చెపుతూనే ఉన్నారు. అధికారులు ఇప్పటికైనా త్వరితగతిన పనులు పూర్తి చేసి ఇండ్లను కేటాయిస్తే ఈ దళారీల బెడద తప్పుతుందని భావిస్తున్నారు.



# రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

నవతెలంగాణ-ముధోల్

రైతుల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండలంలోని చింతకుంట గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ.36 లక్షలు, భోరిగాంలో రూ.86 లక్షలు, కారేగాంలో రూ.36 లక్షలతో నిర్మించిన గోదాంలను ఆయన ప్రారంభించారు. అలాగే చింతకుంట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.20 లక్షలతో మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి రైతులకు ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నదని అన్నారు. రైతు సమస్యలను పరిష్కరించే విధంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేవిధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రామాలు చేపడుతున్నారని చెప్పారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఈ గోదాములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, ముధోల్ పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, చింతకుంట సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, బోరిగాం సర్పంచ్ అమృత మురళీ, ఎంపీటీసీలు పంచిబాయి బాపురావు, జ్యోతి దేవన్న, నాయకులు రాంరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, బాశెట్టి రాజన్న, పోతన్నయాదవ్ పాల్గొన్నారు.

# 'కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు'

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇవ్వని హామీలను సైతం అమలు చేసి సంక్షేమ ఫలాలను అందిస్తున్నామని, ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపనలు చేస్తూ ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్న కాంగ్రెస్, బీజేపీలను నమ్మొదని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ రురల్ మండలంలోని చాందా(టి) గ్రామంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. అనంతరం రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సవారి బంగ్లాను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా ఆ గ్రామ వార్డు సభ్యుడు జలారపు శ్రీనివాస్ ఇటీవల మృతి చెందటంతో ఆయన కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. గంగాపుత్ర సంఘం నాయకులు టాక్రే సతీష్, బోడేవార్ మహేందర్, కిరణ్‌ల ఆధ్వర్యంలో పలువురికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్, రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షుడు రోకండ్ల రమేష్, ఎంపీపీ గంద్రత్ రమేష్, బోదేవర్ మహేందర్, సర్పంచ్ దారట్ల భాస్కర్, మార్కెట్ వైస్ చైర్మన్ రమేష్. బీఆర్ఎస్ నాయకులు మెట్టు ప్రహ్లాద్, కుమ్ర రాజు. ఆరె నరేష్, మాజీ సర్పంచ్ బొజ్జ అడేల్లు, ఉపసర్పంచ్ సుదర్శన్, పీఏసీఎస్ చైర్మన్ కిరణ్ పాల్గొన్నారు.

## ఎల్లారం ఆలయంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆషాడ మాసం చివరి ఆదివారం బోనాల పండుగను పురస్కరించుకొని మండలంలోని ఎల్లారం పోచమ్మ ఆలయంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బూరుగుడ సర్పంచ్ గోపాల్, ఉప సర్పంచ్ కుమార్, బీఆర్ఎస్ నాయకుడు కోవా సాయినాథ్ పాల్గొన్నారు.

## అడెల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని ప్రసిద్ధిగాంచిన అడెల్లి మహపోచమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అషాడ మాసం పురస్కరించుకొని ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ అమ్మవారిని శాకంబేశ్వరిగా అలకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండే భక్తులు అమ్మవారిని దర్శించేందుకు బారులు తీరారు. అలాగే అడెల్లి గ్రామస్థులు గోదావరి నుంచి తెచ్చిన జలాలతో అభిషేకం చేసి అందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారి పూజించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ అయిటి చందు అన్ని ఏర్పాట్లను చేశారు.

## బీఎస్‌పీ ఆధ్వర్యంలో గాంధారి అమ్మవారికి బోనాలు



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ఆషాడ మాస బోనాలను పురస్కరించుకొని బీఎస్‌పీ ఆధ్వర్యంలో ఆదివారం బొక్కలగుట్టలోని గాంధారి మైసమ్మ జాతర సందర్భంగా గాంధారి మైసమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం బీఎస్‌పీ మహిళా జోనల్ కన్వీనర్ మద్దెల భవాని జిల్లా కన్వీనర్ బొడ్డు వినోద, ఎంపీ గుణ మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు బహుజన బోనాలు నిర్వహించి అమ్మవారికి సారెను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణలో బహుజన రాజ్యం రావాలంటే సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ బహుజన ప్రజానీకానికి ఆటపాట ద్వారా తెలియజేస్తూ సబ్బండ వర్గాలను ఏకం చేసే ప్రక్రియలో భాగమే ఈ బహుజన బోనాల జాతర అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు, రజిత, దేవి లక్ష్మి, శారద, పద్మ, తిరుమల, శైలజ, జిల్లా సీనియర్ నాయకులు ఎస్సార్ బోసు పాల్గొన్నారు.

## రోడ్డుపై వరి నాట్లతో బీజేపీ నిరసన



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రధాన రోడ్లు బురదమయంగా మారాయి. ఆదివారం ఆ రోడ్లపై నెలకొన్న బురదలో బీజేపీ నాయకులు వరి నాట్లు వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. స్థానిక సుభాష్‌రోడ్డు, మార్కెట్ ఏరియాలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, నాయకులు వరి నాట్లు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రోడ్ల నిర్మాణానికి ఏడాది క్రితం టెండర్ పూర్తయ్యినా ఇప్పటి వరకు రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడానికి స్థానిక ఎమ్మెల్యే అసమర్థతే కారణమని అన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కోనేరు కోనప్ప సిగ్గుతో రాజీనామా చేయాలని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్‌రావు, సిందం శ్రీనివాస్, నాయకులు వీరభద్రచారి, గోలెం వెంకటేష్, అరుణ్‌లోయ, మాచర్ల శ్రీనివాస్, చన్నపురి గణపతి, చిప్పకుర్తి శ్రీనివాస్, కొండ తిరుపతి, చేరాల శ్రీనివాస్, నికోడె అర్జున్, సందెల భగవంతు, చిప్ప మౌనిక, రాణి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-ఖానాపూర్

ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కమిటి సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఖానాపూర్ పట్టణంలోని పీఆర్‌టీయూ భవన్‌లో ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన నఫీరా తరణంకు రూ.ఐదు వేల నగదు, రెండవ స్థానంలో నిలిచి సఫియా సుల్తానా రూ మూడువేల నగదు మూడో స్థానం సందు కావ్యకు రూ రెండు వేల నగదు ప్రోత్సహకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఖానాపూర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కమిటీ కన్వీనర్ వాల్గో కిషన్ మాట్లాడుతూ ఖానాపూర్ కళాశాలలో బాగా చదివి ప్రతిభ పురస్కారాలు పొందిన విద్యార్థినులు భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టాప్ ర్యాంకర్స్‌కు తన స్వంత డబ్బులుతో ప్రతిభ పురస్కారాలు అందజేస్తానని ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు యుసుఫోద్దీన్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఇంటర్ విద్యాధికారి జాదవ్ పరశురాం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆత్మీయ సమ్మేళనం కమిటీ కార్యవర్గ సభ్యులు బోనగిరి నరేందర్, చిలుకూరి వెంకట్రాములు, మడిగేల గంగాధర్, అమరవేణి రవిందర్ గౌడ్, గౌరికర్ రాజు, తుమ్మనపల్లి వెంకటరమణ, రాష్ట్ర బంజారా సేవాదళ్ కార్యదర్శి భూక్యా గోవింద్ నాయక్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడి నియామకం

నవతెలంగాణ-ఖానాపూర్



అంబేద్కర్ సంఘం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఖానాపూర్ మండలానికి చెందిన రసమల్ల అశోక్ నియామకమయ్యారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా మహా సభల్లో జిల్లా ఉపాధ్యక్షుడిగా అశోక్ ప్రకటించారు. అంబేద్కర్ సంఘం, దళిత జాతి ఉద్ధరణకు, సేవ చేస్తానని తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని కల్పించినందుకు జిల్లా కమిటీ సభ్యులకు అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.